




# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 17-03-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 159 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# ఉపాధి హామీ పనుల్లో రికార్డు సృష్టించాం

## అమూల్ సంస్థతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక చర్యలు

## ఏప్రిల్ 15 కల్లా ఈ లేఅవుట్లలో కరెంటు, నీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలి

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి : అమూల్ సంస్థతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికలు కారణంగా చాలా రోజులగా కలెక్టర్లతో సమావేశం కాలేకపోయానని, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియలో ఆరు రోజుల ప్రక్రియ మాత్రమే మిగిలి ఉందని తెలిపారు.

అదికూడా ముగిస్తే.. ఇక వ్యాక్సినేషన్, పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలమీద దృష్టిపెట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఉపాధి హామీ పనులు, ఇళ్లపట్టాలు, స్కూళ్లు, అంగన్‌వాడీ సెంటర్లలో నాడు -- నేడు, మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు, మెడికల్‌కాలేజీలు, ఆర్ అండ్ బి, వైయస్సార్ బీమా, జగన్నతోడు, వైయస్సార్ చేయూత, వైయస్సార్ ఆసరా ప్రగతి, రబీ- 2020, ఖరీఫ్-2021 పంటల కొనుగోళ్లు, జగనన్న విద్యా దీవెన , వాలంటీర్లకు సత్కారం, వైయస్సార్ సున్నా వడ్డీ రైతులకు, వైఎస్సార్ సున్నా వడ్డీ స్వయం సహాయ సంఘాలకు, జగనన్న వసతి దీవెన కార్యక్రమాలపై సీఎం సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో సీఎం వైఎస్ ఏమన్నారో ఆయన మాటల్లోనే..

'ఉపాధిహామీ పనుల్లో రికార్డు సృష్టించాం. మార్చి 15 నాటికి 2427 లక్షల పనిదినాలు కల్పించాం. 2525 పనిదినాలు ముగియనున్న ఆర్థిక సంవత్సరంలో ఇవ్వగలిగాం. దాదాపు రూ.6వేల కోట్ల రూపాయలు ఉపాధి హామీ కింద కూలీలకు ఇవ్వగలిగాం. కలెక్టర్లందరికీ అభినందనలు. యుద్ధ ప్రాతిపదికన గ్రామ సచివాలయాల నిర్మాణాలను పూర్తిచేయాలి. మే, 2021 నాటికి అన్ని భవనాలూ పూర్తయ్యేలా చూడాలి. అలాగే ఆర్బీకేలను పూర్తి చేయడంపైనా దృష్టిపెట్టాలి. ఆర్బీకేల ఏర్పాటును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అలాగే వైయస్సార్ హెల్త్‌క్లినిక్స్‌ను పూర్తిచేయడంపైనా దృష్టిపెట్టాలి. వీటన్నింటిపైనా కలెక్టర్లు, అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలి.

పాల రైతులకు మంచి ధర వచ్చేలా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. బీఎంసీ, ఏఎంసీల నిర్మాణాలపైనా దృష్టిపెట్టాలి.నెలాఖారు కల్లా అన్ని ప్రాంతాల్లో బీఎంసీ, ఏఎంసీల నిర్మాణం మొదలుపెట్టాలి, ఆగస్టుకల్లా పూర్తిచేయాలి. ఉపాధిహామీ కింద మొదలుపెట్టిన సీసీ రోడ్లు, డ్రైన్స్‌ను వెంటనే పూర్తిచేయాలి.

అక్కడక్కడా మిగిలిపోయిన ఇళ్లపట్టాల పంపిణీని పూర్తిచేయాలి. అలాగే కొత్తగా దరఖాస్తు పెట్టుకున్న వారికి 90 రోజుల్లోగా పట్టాలు ఇవ్వాలి. కచ్చితంగా నిర్ణీత సమయంలోగా అర్హులైన వారికి ఇంటిస్థలం పట్టా అందాలి. కొత్తగా అర్హులుగా గుర్తించిన 11,334 మందికి పట్టాలను కూడా వెంటనే అందించాలి. మిగిలిన దరఖాస్తుల వెరిఫికేషన్ కూడా

తరువాయి 2లో..

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను

# వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి




విశాఖపట్నం : ప్రభుత్వ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్.పి.లతో క్యాంప్ కార్యాలయం నుండి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధిహామీ పథకం, గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, డా. వై.యస్.ఆర్. హెల్త్ క్లినిక్ లు (గ్రామీణ), ఇళ్లపట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణాల ప్రారంభం పురోగతి, నాడు - నేడు, స్కూల్స్, అంగన్ వాడీ కేంద్రాలు, మల్టీ పర్పస్ వినియోగంపై భూ సేకరణ, వైద్య కళాశాలలు, రహదారులు, భవనాలు, వై.యస్ఆర్. భీమా, జగనన్న తోడు, వై.యస్.ఆర్. చేయూత మరియు వై.యస్.ఆర్ ఆసరా పురోగతి, రబీ ప్రొక్యూర్ మెంట్, ఖరీఫ్ ప్రిపరేషన్, జగనన్న విద్యా దీవెన, వాలంటీర్ ఫెసిలిటీస్, వాలంటీర్ ఫెలిసిటేషన్, తదితర అంశాలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్

తరువాయి 2లో..



# పి ఎఫ్ వడ్డీపై టాక్స్ సమంజసమే

### రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ : ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)పై వడ్డీ రూపంలో లభించే ఆదాయంపై పన్ను విధిస్తూ ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ సింగ్ థాకూర్ సమర్ధించుకున్నారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వి.విజయసాయ రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వకంగా బదులిస్తూ కొందరు ఉద్యోగులు తమ పిఎఫ్ ఖాతాల్లో పెద్ద మొత్తాలను జమ చేస్తూ తద్వారా వచ్చే ఆదాయంపై పన్ను మినహాయింపు పొందు తున్నారని తెలిపారు. వడ్డీపై సమకూరే ఆదాయంపై పన్నుమినహాయింపుకు సంబంధించి ఎలాంటి పరిమితులు లేనందున పెద్ద మొత్తాలలో పీఎఫ్‌లో కంట్రిబ్యూట్ చేస్తున్న కొందరు ఉద్యోగులు మాత్రమే ఈ మినహాయింపు వలన అనుచితమైన లబ్ధి పొందుతున్నట్లుగా

తరువాయి 2లో..

# రాజధాని పేరుతో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగింది

### మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం : అమరావతిలో దళితుల భూములను ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిపి చంద్రబాబు అక్రమంగా కాజేశారని మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణకు ఎదుర్కొవాలని బొత్స డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో బొత్స మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచే అమరావతి భూకుంభ కోణంపై ప్రశ్నిస్తుందని బొత్స సత్యనారాయణ గుర్తుచేశారు. అయితే తమ ప్రభుత్వానికి చంద్రబాబుపై కక్ష సాధించాల్సిన అవసరం లేదన్నారు.

ఒకవేళ చంద్రబాబు ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరపనట్టైతే విచారణ ఎదుర్కొవాలిగానీ..కోర్టులకు వెళ్ళి అడ్డదారిలో స్టేలు తెచ్చుకోవడమేంటని బొత్స ప్రశ్నించారు. ఈ సందర్భంగా

తరువాయి 2లో..

# మార్చి 18న మేయరు, డిప్యూటీ మేయరు ఎన్నికలు

### - జిల్లా కలెక్టరు మరియు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి వి.వినయ్ చంద్



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కు మేయరు, డిప్యూటీ మేయరు ఎన్నికలు మార్చి 18 వ తేదీన జరుగనున్నాయని విశాఖపట్నం జిల్లా కలెక్టరు మరియు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి వి. వినయ్ చంద్ అన్నారు. ఈ విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం జి.వి.యం.సి. సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు.

తేది.18-03-2021న ఉదయం 11గం. లకు నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లతో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని కలెక్టరు తెలిపారు. ఎన్నికైన వార్డు మెంబర్లు తప్పనిసరిగా తమ ఎన్నికల ధృవీకరణ పత్రంతో మేయరు, డిప్యూటీ మేయరు ఎన్నికలకు హాజరుకావలసి ఉంటుందని కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలక్టరు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమీషన్ వారి ఆదేశాల మేరకు మార్చి 18 వ తేదీన జి.వి.యం.సి.లో మేయరు, డిప్యూటీ మేయరు పదవులకు జరుగుచున్న ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన 98 మంది వార్డు మెంబర్లు మరియు 15 మంది ఎక్షఅఫీషియో సభ్యులతో కలిపి మొత్తం 113 మంది ఓటు హక్కును వినియోగించుకుంటారన్నారు.

ఈ ఎన్నికలలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలైన బి.జె.పి, సి.పి.ఐ, సి.పి.ఐ(ఎం), టి.డి.పి, వై.ఎస్.ఆర్. సి.పి.లు విప్ జారీ చేయవలసి ఉంటుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా వివరాలతో కూడిన అనుబంధం పత్రాలు- 1, 2, 3 (Annexure -- I, II, III) మరియు మేయరు, డిప్యూటీ మేయరు అభ్యర్థులను


తరువాయి 2లో..

# చంద్రబాబుకు సీఐడీ నోటీసులు

హైదరాబాద్: తెలుగుదేశం అధినేత, మాజీ సీఎం చంద్రబాబునాయుడికి ఏపీ సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇవాళ ఉదయం హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన సీఐడీ అధికారులు రాజధానిలో అసైన్డ్ భూముల విషయంలో విచారణకు సంబంధించి 41 సీఆర్‌పీసీ కింద నోటీసులు ఇచ్చామని సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ వెల్లడించారు. ఈనెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు విజయవాడలోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి రావాలని నోటీసులో పేర్కొన్నారు. ఆరోజు చంద్రబాబు స్టేట్‌మెంట్ తీసుకోనున్నారు. చంద్రబాబుతో పాటు మాజీ మంత్రి పి.నారాయణకు కూడా సీఐడీ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలోనే ఉన్నారు. చంద్రబాబుకు సీఐడీ అధికారులు నోటీసులు ఇవ్వడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

అమరావతి ప్రాంతంలో ఉన్న అసైన్డ్ భూముల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించి గత నెలలో

తరువాయి 2లో..






# వచ్చే ఏడాది గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి




శ్రీకాకుళం : వచ్చే ఏడాది గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తుమని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ వచ్చే ఏడాది గృహ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తుమన్నారు. అర్హత కలిగిన వారికి జగనన్న కాలనీల్లో ఇంటి స్థలం ఇవ్వాలని సియం పేర్కొన్నారు. అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించాలని అన్నారు. మొదటి దశలో 15.60 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతించగా ఇప్పటికే 14 లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలనాపరమైన ఆమోదం మంజూరు చేశామని చెప్పారు. కాలనీల్లో నీరు, విద్యుత్తు సరఫరా ఏప్రిల్ 15 నాటికి పక్కాగా ఉండాలని సియం స్పష్టం చేశారు. ప్రతి కాలనీలో ఒక మోడల్ హౌస్ నిర్మించాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో భాగంగా గ్రామ సచివాలయాల భవనాలు పూర్తి చేయాలని ఆయన అన్నారు. యుద్ధప్రాతిపదికన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాలు మే 31 నాటికి పూర్తి చేయాలని, ఖరీఫ్ కు రైతులకు సేవలు అందించుటకు దృష్టి సారించాలని పేర్కొన్నారు. కడప, కర్నూల్ జిల్లాలతో పాటు శ్రీకాకుళం జిల్లాలో కూడా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో మెటీరియల్ కాంపోనెంట్ క్రింద కనీసం వంద కోట్ల రూపాయల పనులు చేయాలని ఆదేశించారు. పాల వెల్లువ కార్యక్రమం క్రింద ఆగస్ట్ నాటికి ఎఎంసియు, బిఎంసియులను నిర్మించాలని అన్నారు.

నాడు - నేడు పనులను ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. వై.యస్.ఆర్ ప్రీ ప్రైమరీ భవనాలు నిర్మాణానికి స్థలాలను గుర్తించాలని అన్నారు. అంగన్వాడీలు వై.యస్.ఆర్ ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్పు జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఆర్.బి.కెలకు ఆనుకుని మల్టిపర్పస్ భవనాలు (బహుళ ప్రయోజనాల) నిర్మించాలని, స్థలాల ఎంపికలో జాప్యం జరగరాదని ఆయ స్పష్టం చేసారు. వ్యవసాయ సలహా మండలి సమావేశాలు గ్రామ సచివాలయం పరిధిలో జరగాలని ఆయన సూచించారు. జగనన్న తోడు, చేయూత, ఆసరా పథకాలు క్రింద యూనిట్లు ప్రారంభానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయాలని ఆయన అన్నారు. సియం యాప్ వినియోగించాలని సూచించారు. ఇ క్రాప్ రియల్ టైం లో జరగాలని పేర్కొన్నారు.



ఏప్రిల్ 6న వై.యస్.ఆర్ బీమా, ఏప్రిల్ 9న విద్యా దీవెన, ఏప్రిల్ 23న, ఉగాది రోజున వాలంటీర్లకు సత్కార కార్యక్రమాలు, ఏప్రిల్ 16న రైతులకు సున్నావడ్డీ, ఏప్రిల్ 30న ఎస్.హెచ్.జీలకు సున్నావడ్డీ, ఏప్రిల్ 27న వసతి దీవెన ఉంటాయని సియం చెప్పారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జె నివాస్, ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, డా.కె.శ్రీనివాసులు, ఆర్.శ్రీరాములు నాయుడు, గృహ నిర్మాణ సంస్థ పిడి టి.వేణుగోపాల్, డిఎంహెచ్ఓ డా.కె.సి.చంద్ర నాయక్, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, సిపిఓ ఎం.మోహన రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి హెచ్.కూర్మారావు, డిపిఓ వి. రవికుమార్, మెప్మా పిడి ఎం.కిరణ్ కుమార్, ఐసిడిఎస్ పిడి జి.జయదేవి, డీఆర్డీఏ పిడి బి.శాంతి శ్రీ, సమగ్ర శిక్షా అభియాన్ ఇఇ వి.వెంకట కృష్ణయ్య, మార్క్ ఫెడ్ డిఎం కె.యు.ఎం రమణి తదితరులు పాల్గొన్నారు.

## వంశీ కృష్ణకు అభినందనలు తెలియచేసినా సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్ వెల్ఫేర్ అసోసియేషన్

విశాఖపట్నం : స్థానిక ఎన్నికల్లో బారి మెజారిటీతో విజయం సాధించిన వైస్సార్సీపీ మేయర్ అభ్యర్థి వంశీ కృష్ణకు విశాఖ సెంట్రల్ పార్క్ ఫుడ్ ట్రక్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున అధ్యక్ష కార్యదర్శిలు మరియు సభ్యులు కలిసి పుష్ప గుచం ఇచ్చి దూషల్వాతో సత్కరించి అభినందనలు తెలియచేశారు ఈసందర్భంగా ఫుడ్ కోర్ట్ కి సమందించి సమస్యలు పరిష్కరించాలని వంశీ కృష్ణకు అధ్యక్షుడు శ్రీకాంత్ వివరించారు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.

ఈకార్యక్రమంలో అధ్యక్షుడు కె.శ్రీకాంత్,కార్యదర్శి. ఎం. లలిత కుమారి. మరియు తిరుమల దేవి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న నిర్వాసితుల నిరాహార దీక్షలకు జి ఎస్ ఎల్ ఉమెన్స్ వీకర్స్ వెల్ఫేర్ సొసైటీ సంఘీభావం




గాజువాక: ఉక్కు కర్మాగారం ప్రయివేటికరణకు వ్యతిరేకంగా జరుగుతున్న నిర్వాసితుల నిరాహార దీక్షలకు సంఘీభావం గా జి ఎస్ ఎల్ ఉమెన్స్ వీకర్స్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ బొండా శ్రీదేవి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళా సోదరిమనులు మంగళవారం నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

ఈ సందర్బంగా శ్రీదేవి మాట్లాడుతూ ఎన్నికలు ఉన్న సమయంలో అన్ని రాజకీయ పార్టీలు ఎటువంటి త్యాగలకయినా సిద్దమని ఎన్నికలయిపోగానే ఎవరూ కనిపించడం లేదని, రాజకీయాలని ప్రక్కన పెట్టి అందరూ నిర్వాశితులకు న్యాయం చేయాలనీ, నిర్వాసితుకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ములగపాక రామలక్ష్మి, రమణమ్మ, వెంకటేశ్వరి, నీలవేణి, వెంకటి, రాధాకృష్ణ వేణి, బొండా యల్లాజీ రావు, మడుగుల నరసింగ రావు, ఉమ్మిడి అప్పారావు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వికాస్ రాజుకు మెరుగైన వైద్యం అందించాలి

**- మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్**



అనంతగిరి : విశాఖపట్నం జిల్లా పెదబయలు మండలం గోమంగి గ్రామానికి చెందిన కూడా వికాస రాజ్ అనారోగ్యంతో గత కొంత కాలంగా బాధ పడుతున్న విషయం టీవీల్లో , పత్రికల్లో, సోషల్ మీడియాలో ,వైరల్ అవుతున్న ప్రభుత్వానికి , అధికారులకు తెలిసినప్పటికీ నేటి వరకు వికాస్ రాజుకు మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రిలో పంపించక పోవడం చాలా దుర్మార్గమని లిమాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్లి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ గిరిజనుల ఆరోగ్యం పట్ల తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కింద అనేక మందికి వైద్య సేవలు అందించామని, ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి, గిరిజనులకు మెరుగైన వైద్యం అందించడంలో విఫలమవుతున్నారని. వికాస్ రాజ్ చాలా సీరియస్ కండిషన్లో ప్రస్తుతానికి ఉన్నారని, తక్షణమే ఆస్పత్రిలో పంపించి మెరుగైన వైద్య సేవలు అందించాల్సి ఉందని, ఇప్పటికే నిర్లక్ష్యం జరిగిందని, వికాస్ రాజ్ కి జరగరానిది ఏం జరిగినా అది ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు. మెరుగైన వైద్యం కోసం పాడేరు ఐటిడిఎ పిఓ, మరియు ఆరోగ్య శ్రీ డాక్టర్ తో ఫోన్ లో మాట్లాడటం జరిగిందని వారన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి సాగర్, మురళి, మరియు లిఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య విశాఖజిల్లా సహాయకార్యదర్శి కూడారాధాకృష్ణ.గోమంగి మండల సాధన సమితి నాయకులు జంపరంగి తిరుపతి. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మహెూన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు

పాడేరు (విజయభాను) : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అహర్నిసలు కృషిచేసి ప్రత్యేక రాష్ట్రం సంపాదించుకోవడానికి ఎన్నో త్యాగాలు చేసి ఆమరణ నిరాహారదీక్ష చేసిన మహెూన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఐటిడిఎ పిఓ డా.సలిజాముల వెంకటేశ్వర్ కొనియాడారు. మంగళవారం స్థానిక ఐటిడిఎ సమావేశ మందిరంలో 120 వపొట్టి శ్రీరాముల జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి అయిన మహా పురుషుడు అన్నారు. ఆంధ్రులకు ప్రాంతీయ భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుకు కారణభూతుడైనవాడు మహాత్మ గాంధీ బోధించిన సత్యం,అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నఐటిడిఎపరిపాలనాధికారి కె.నాగేశ్వర రావు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం చేసిన త్యాగాలు ఎప్పటికీ మరువలేమని అన్నారు. డిడి ట్రైబల్వెల్ఫేర్విజయకుమార్,డిఎమ్ హెచ్ఓ కె.లీలాప్రసాద్, కాఫీ ఏడి రాధాకృష్ణ, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ కృష్ణారావు మరియు ట్రైబల్ వెల్ఫేర్,పంచాయతీ రాజ్ , ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## ఉపాధి హామీ పనుల్లో రికార్డు సృష్టించాం

పూర్తిచేయాలి. ఏప్రిల్ నుంచి వీరికి అవసరమైన భూముల గుర్తింపు, కొనుగోలు ప్రక్రియలపై దృష్టిపెట్టాలి.

తొలివిడతలో 15.60లక్షల ఇళ్లను నిర్మించబోతున్నాం. దీనికి సంబంధించిన అన్నిరకాల ప్రక్రియలను పూర్తిచేయాలి. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సన్నాహక పనులను ముమ్మరం చేయాలి. లే అవుట్లలో నీళ్లు, కరెంటును వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. ఏప్రిల్ 15 కల్లా ఈ లేఅవుట్లలో కరెంటు, నీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 15 నుంచి ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుంది. ప్రతి కాలనీలో ఒక మోడల్హౌస్ కట్టాలి. తామే ఇళ్లు కట్టుకుంటామన్న వారికి నిర్మాణ సామగ్రిని అందించాలి. పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిర్మాణ సామగ్రిని కొనుగోలుచేస్తున్నందున లబ్ధిదారులకు తక్కువ ధరకు సిమ్మెంటు, స్టీలు, మెటల్ లాంటి నిర్మాణ సామగ్రి లభిస్తుంది, వారికి మేలు జరుగుతుంది. గ్రామ సచివాలయాల్లోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లు.. ఇలా వీరి సేవలను వాడుకోవాలి' అని సీఎం జగన్ ఆదేశించారు.

**మెడికల్కాలేజీల నిర్మాణం**

ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక మెడికల్కాలేజీని తీసుకు వస్తున్నాం. బోధనాసుపత్రితోపాటు నర్సింగ్ కాలేజీ కూడా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.కాలేజీలకు భూములను గుర్తించి, వాటిని సేకరించే పనులు పూర్తిచేయాలి.పులివెందుల, పిడుగురాళ్ల, అమలాపురం, పాలకొల్లు, ఆదోని, మచిలీపట్నంల్లో ఆరు చోట్ల ముందస్తుగా నిర్మాణాలు ఏప్రిల్లో మొదలు పెట్టడానికి చర్యలు తీసుకుంటున్నాం.జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూములను సేకరించాలి.దీనిపై కలెక్టర్లు దృష్టిపెట్టాలి.ప్రత్యేక సెల్ను ఏర్పాటుచేయాలి' అని సీఎం జగన్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయాలి

నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, ఎస్.పి. బి. కృష్ణారావు, జిల్లా జాయింట్ కలెక్టర్లు ఎం. వేణుగోపాల్ రెడ్డి, పి. అరుణ్ బాబు, ఆర్. గోవిందరావు, డిఆర్డిఎ పిడి వి. విశ్వేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ జె.డి. రమణమూర్తి, వ్యవసాయ శాఖ జె.డి. లీలావతి, జిల్లా విద్యా శాఖాధికారి లింగేశ్వర్ రెడ్డి, మెప్మా పిడి శ్రీనివాసరావు, పంచాయితీరాజ్ ఎస్.ఇ. సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 18న మేయరు, డిప్యూటీ మేయరు ఎన్నికలు

నామినేట్ చేసేందుకు సంబంధించిన “ఎ” “బి” ఫారాలును నిర్ణీత సమయంలో సంబంధిత జి.వి.యం.సి. అధికారులకు అందజేయ వలసినదిగా కలెక్టరు తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను సజావుగా నిర్వహించేటట్లు చూడాలని అదనపు కమీషనర్లు పి. ఆషా జ్యోతి, ఎ.వి. రమణిలను కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్. విజయానందరెడ్డి(బి.జె.పి), బి. గంగారావు, ఆర్.కె.ఎస్.వి.కుమార్ (సి.పి.ఐ.(ఎం). పాసర్ల ప్రసాద్ (టి.డి.పి.), తైనాల విజయ్ కుమార్ (వై.ఎస్.ఆర్.సి.పి), అదనపు కమీషనర్లు పి. ఆషాజ్యోతి, ఎ.వి.రమణి, వ్యయ పరిశీలకులు వై.మంగపతిరావు, సెక్రటరీ లావణ్య,, జి.వి.యం.సి. సలహాదారు జి.వి.వి.ఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని పేరుతో ఇన్సైడ్ ట్రేడింగ్ జరిగింది

ఈ సందర్భంగా బొత్స , వైఎస్సార్సీపీవై చంద్రబాబు చేసిన ఆరోపణలను ఖండించారు. తాము అధికారంలోకి వచ్చి రెండేళ్ళయ్యిందని ఒకవేళ మేము తప్పుచేస్తే ఇప్పటివరకు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్చుకొలేక చంద్రబాబు బురద జల్లడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కాగా, దళితులకు అన్యాయం జరిగితే ఎవరైన ఫిర్యాదు చేయవచ్చని, కేవలం దళితుడే కావాల్సిన అవసరం లేదని గుడివాడ ఎమ్మెల్యే అమర్నాథ్రెడ్డి పేర్కొన్నారు. అయితే, రాజధాని భూఅక్రమాలపై ఆర్కే ఫిర్యాదుచేస్తే తప్పేంటని ప్రశ్నించారు.

## పిఎఫ్ వడ్డీపై టాక్స్ సమంజసమే

బొత్స , గుర్తించినట్లు ఆయన వెల్లడించారు. పిఎఫ్ వడ్డీపై పన్ను మినహాయింపుకు పరిమితులు విధించడానికే ఈ ఏడాది బడ్జెట్లో ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 10కి సవరణలు చేపట్టాలని ప్రతిపాదించినట్లు మంత్రి తెలిపారు.

ఈపీఎఫ్ చట్టంలోని నిబంధనలను అనుసరించి ఒక ఆర్థిక సంవత్సరంలో ఆదాయం, అప్పుల ప్రాతిపదికగా పీఎఫ్ వడ్డీ రేటు నిర్ణయం జరుగుతుందని తెలిపారు. పిఎఫ్ వడ్డీ రేటు ఫిక్సడ్గా ఉండదు. ఆ ఏడాది పిఎఫ్ నిధులపై వచ్చిన ఆదాయం ఆధారంగా మాత్రమే వడ్డీ రేటు నిర్ణయం జరుగుతుందని అన్నారు.

## చంద్రబాబుకు ఏపీ సీఐడీ నోటీసులు

మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సీఐడీ అడిషినల్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో పాటు కొన్ని ఆధారాలు కూడా సమర్పించారు. దీనిపై ప్రాథమిక విచారణ జరిపిన సీఐడీ డీఎస్పీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. నివేదిక ఆధారంగా ఇవాళ చంద్రబాబుతోపాటు, మాజీ మంత్రి నారాయణకు నోటీసులు ఇచ్చామని సీఐడీ అధికారులు స్పష్టం చేశారు. చంద్రబాబుకు సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేయడంపై తెదేపా శ్రేణులు భగ్గుమన్నాయి. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నోటీసు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైకాపా బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు.

## కుంచుమాంబ అమ్మవారికి మొక్కులు చెల్లించిన 50 వ వార్డ్ కార్పొరేటర్



మాధవధార : గ్రేటర్ విశాఖ ఎన్నికలలో 50 వ వార్డ్ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున విజయం సాధించిన వావిలపల్లి ప్రసాద్ కి మద్దతుగా నిలిచిన 50 వ వార్డ్ సీనియర్ నాయకులు నంబళ్ల కన్నారావు ఆధ్వర్యంలో మాధవధారలో ఇలవేలుపు శ్రీ కుంచుమాంబ అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

ఈ కార్యక్రమంలో భాగది విజయ్, డాక్టర్ నిర్మల, వెంకటరావు, సీపాన రాము, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయాకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దాయత్తున పాల్గొన్నారు

## త్వరలో క్షేత్ర స్థాయి లో విద్యార్థులకు వినియోగదారుల చట్టాల పై అవగాహన కార్యక్రమాలు మరియు పోటీలు




విశాఖపట్నం : వినియోగదారుల దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తం గా పలు చోట్ల అవగాహన సదస్సులు , కార్యక్రమాలు చీఫ్ ప్యాట్రన్ హబీబ్ సుల్తాన్ అలీ మరియు రతన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించామని , వినియోగదారుల పరిరక్షణ కోసం అను నిత్యం సుమారు మూడువొందల మంది ఆసరా ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పని చేస్తున్నారని త్వరలో మొబైల్ న్యాయ సలహా వాహనాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని , ఈ ప్రక్రియ లో మంత్రి కోడలి నాని తో కూడా సంప్రదింపులు జరుపుతు న్నామని , అలాగే ప్రతి విద్యా సంస్థలో ప్రత్యేకించి వినియోగదారుల సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక చేస్తున్నామని , దీనికి జిల్లా కలెక్టర్ల వద్దకు వెళ్లి అక్కడ నుండి కార్యక్ర మాలు మొదలుపెడ్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ అశ్ర అవేర్నెస్ హెడ్ వీరుమామ తెలిపారు .

## ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

### జనవరి 2021 విద్యా సంవత్సరానికి మార్చి 31 వరకు గడువు పెంపు

విశాఖపట్నం : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జనవరి 2021 విద్యాసంవత్సరానికి గానూ వివిధ దూరవిద్యా కోర్సులతోపాటూ ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాల కోసం గడువును మార్చి 31వ తేదీ వరకు పెంచింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం ఒక ప్రకటన జారీ చేసింది. సుమారు 180 దూరవిద్యాకోర్సులకు అడ్మిషన్లు జోరుగా కొనసాగుతున్నాయి. అన్ని రకాల డిప్లొమా, పిజి డిప్లొమా, డిగ్రీ, పి.జి కోర్సులలో

ప్రవేశాలకు మార్చి 31వ తేదీ వరకు అడ్మిషన్లు ఆన్ లైన్ ద్వారా పొందే వీలుంది. ఇగ్నో వెబ్సైట్ లో ఉన్న అడ్మిషన్ల లింక్ ద్వారా లేదా కింద ఇవ్వబడిన లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు.

https://ignouadmission.samarth.edu.in

విశాఖపట్నం ప్రాంతీయకేంద్రం పరిధిలోని 5 జిల్లాల్లో ఉన్న అధ్యయన కేంద్రాలన్నిటిలో ఈ విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశాలు పొందే వీలుంది.ప్రవేశాలన్నీ ఆన్లైన్ విధానంద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఫీజులు కూడా ఆన్లైన్ ద్వారానే కట్టాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన కోర్సులలో ఎస్ సి., ఎస్.టి. విద్యార్థులకోసం పూర్తి ఫీజు రాయితీకూడా విశ్వవిద్యాలయం కల్పిస్తోంది. మరిన్ని వివరాలకోసం ఇగ్నో వెబ్సైట్ చూడవచ్చు లేదా ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఈమెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

## ఏయూకు మహీధర కెమికల్స్ రూ 10 లక్షల విరాళం

### *ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్‌లో యుటిలిటీ సెంటర్ ఏర్పాటుకు సహాయం*



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయానికి మహీధర కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ 10 లక్షలు విరాళంగా అందించింది. మంగళవారం ఉదయం సంస్థ ప్రతినిధి, పర్చేజ్ మేనేజర్ ఎం.సూర్య నారాయణ రాజు సంస్థ తరపున రూ 10 లక్షల చెక్‌ను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌కు అందజేశారు. ఈ నిధులను ఏయూలో ఏర్పాటు చేస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్‌లో యుటిలిటీ సెంటర్ ఏర్పాటుకు వెచ్చించాలని వీరు కోరారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న విప్లవాత్మక కార్యక్రమాలకు తమ వంతు సహాకారంగా దీనిని అందించామన్నారు. భవిష్యత్తులో విద్యార్థులను ఆవిష్కర్తలుగా, యువ పారిశ్రామిక వేత్తలుగా నిలపే కార్యక్రమాలకు తాము సహకారం అందించడం ఆనందాన్నిచ్చిందన్నారు. తమ సంస్థ సామాజిక బాధ్యతగా ఉన్నత విద్యను, యువతను ప్రోత్సహించే ఉద్దేశంగా దీనిని అందించామన్నారు.

ఈ సందర్భంగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఉపయుక్తంగా నిధులు అందించడం శుభ పరిణామమన్నారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులకు వర్సిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

భవిష్యత్తులో సైతం మరింత సహకారం అందిస్తూ, వర్సిటీ ప్రగతిలో భాగం కావాలని కోరారు.

## శ్రీ శ్రీ పెంటమాంబ అమ్మవారిని దర్శించుకున్న 59వ వార్డ్ వైకాపా అధ్యక్షుడు పుర్రె సురేష్ యాదవ్



ములగాడ: హిమాచల్ నగర్ లో కొలువై ఉన్న శ్రీ పెంటమాంబ అమ్మవారిని మంగళ వారం 59వ వార్డు వైసిపి ప్రెసిడెంట్ పుర్రె సురేష్ దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఇటీవల జరిగిన జివిఎంసి ఎన్నికల్లో తన సతీమణి పుర్రె పూర్ణ శ్రీ అమ్మవారి కృపా కటాక్షాలతో విజయం సాధించినందుకు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నమ్మి గౌరీశ్వర రావు వారిని అభినందిస్తూ ప్రత్యేక పూజలు జరిపించి అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు చేయాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా వార్డు ప్రెసిడెంట్ పుర్రె సురేష్ మాట్లాడుతూ మే నెలలో జరగబోయే అమ్మవారి పండగలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నమ్మి గౌరీశ్వర రావు, అధ్యక్షులు అప్పలరాజు, గురునాథ్, రవి, శ్రీనివాసరావు, రమణ, సాగర్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు అంద జేసిన

### రెండవ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ

భీమునిపట్నం : జీవీఎంసీ రెండవ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ నీ రెండవ వార్డ్ టిడిపి నాయుకులు కార్యకర్తలు ఆమె కి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆమె గొల్లల పాలెం ఉన్న మన కుటుంబము అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి పిల్లకు అందజేశారు. అలాగే రెండు నెలల లకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాడు.అప్పలనాయుడు ,రాజు , నమ్మి శ్రీరామ్ మన కుటుంబము సభ్యులు వెంపాడ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## పూడిమడక తీరంలో లైటింగ్ పనులకు మార్కింగ్



అచ్యుతాపురం : ఏషియన్ పెయింట్స్ సహాకారంతో తీరంలో ఏర్పాటు చేయనున్న లైటింగ్ పనులకు పూడిమడక సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ మంగళవారం మార్కింగ్ వేయించారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాత్రి సమయంలో సముద్రంలోకి వేటకు వెళ్లేటప్పుడు , వచ్చేటప్పుడు మత్స్యకారులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు ( కన్నబాబురాజు) తీరంలో లైటింగ్ ఏర్పాటు చేయుస్తున్నారన్నారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పోలవరపు పారునాయుడు , ఉప సర్పంచ్ గంగిరి లక్ష్మిరవి , దూడ మసేను , కొవిరి మహేష్ , వార్డు మెంబర్లు తదితరులు ఉన్నారు .

## రక్షిత ఫార్మా పరిశ్రమలో జాతీయ భద్రతా ముగింపు వారోత్సవాలు



పరవాడ మార్చి 16 ( విజయ భాను ) : మండలంలోని జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో ఉన్న రక్షిత ఫార్మా పరిశ్రమలో వారం రోజుల 50వ జాతీయ భద్రతా వారోత్సవాలులో భాగంగా మంగళవారం ముగింపు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఈ వారోత్సవాల కు ముఖ్య అతిథులుగా రక్షిత్ గ్రూప్ ఆఫ్ కంపెనీ సి హెచ్, ఎ పి రామేశ్వరరావు, జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివ శంకర్ రెడ్డి, ఇన్ స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావ్ లు పాల్గొని కార్మికులును ఉద్దేశించి మాట్లాడుతూ భద్రత యొక్క విధి విధానాలు, ప్రాముఖ్యతను గూర్చి ఉద్యోగులకు వివరించారు.

ఉద్యోగులకు, క్విజ్ పోటీలు, చిత్రలేఖనం మరియు భద్రత పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో రక్షిత్ ఫార్మా కంపెనీ ప్రతినిధి పాపయ్య దొర, సేఫ్టీ మేనేజర్ ఆర్ .వి. యస్ కుమార్, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బెహరా కు శుభాకాంక్షలు తెలిపిన కాపు సంఘం



(గోపాళపట్నం)గ్రేటర్ విశాఖ కార్పోరేషన్ ఎన్నికలలొ 91 92 వార్డు లలో విజయధుందిభి మోగించిన సందర్భంగా విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బెహరా భాస్కర్రావు ని గోపాళపట్నం కాపు సంఘం సభ్యులు కలసి అభినందనలు తెలిపారు కార్యక్రమం లొ సంఘం అధ్యక్షుడు కంచిపాటి చంటి,కార్యధర్శి రాళ్లబండి నాగేశ్వరరావు, నారిపిన్ని అప్పలరాజు,పతివాడ అప్పన్న,గొర్లె శ్రీనివాసరావు, కంపర కోటేశ్వరరావు,గొలుగొండ శ్రీనివాసరావు,ముక్కశివాజి,సంఘ సభ్యులు పాల్గొనన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌తో భేటి అయిన అరకు ఎంపి మాధవి



కొయ్యూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహణ్‌రెడ్డితో అరకు ఎంపి గొడ్డేటి మాధవి భేటి అయ్యారు. ఈ సందర్భంగా అరకు ఏజెన్సీ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి కోసం చర్చించారు. అలాగే కొయ్యూరు మండలం గాదిగుమ్మి వాటర్ పాల్స్, అనంతగిరి మండలం సరయ వాటర్ పాల్స్‌లను ఆధునీకరణ చేయడం ద్వారా అక్కడ జీవిస్తున్న గిరిజన యువతకు ఉపాధి కల్పించడంతో పాటు టూరిజాన్ని ఏజెన్సీ ప్రాంతంలో విస్తరించవచ్చునని సీఎంకు చెప్పాపరు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి గాదిగుమ్మ, సరయ వాటర్ ఫాల్స్ ఆధునీకరణ పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న డుంబ్రిగూడ మండలం పర్యాటక చాపరాయి వాటర్ ఫాల్స్ ఆధునీకరణ చేయడం ద్వారా పర్యాటకుల్ని ఆకర్షించే విధంగా ఉండటం కొరకు రూ.2కోట్ల నిధులతో కేబుల్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.



*రేటర్ విశాఖ 50వ వార్డ్ కార్పొరేటర్ వావిళ్ళపల్లి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏ.ఈ గణేష్, ప్రసాద్ వర్క్ ఇన్స్పెక్టర్ S. అప్పారావు, కాళిదాస్ ఈశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.*



*అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా మంగళవారం విశాఖపట్నం రేంజ్ పోలీసు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి రేంజ్ డీఐజీ ఎల్ కే వి.రంగారావు పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ఈ సందర్భంగా డీఐజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.*







*ప్రముఖులను కలసిన బెహరా(గోపాళపట్నం) నగరంలొ వైసిపి కార్పోరేషన్ ఎన్నికల్లో విజయదుందిభి మోగించడతొ నగరంలొ ఎక్కడ చూసినా వైసిపి శ్రేణుల విజయధరహాసమె 91 92 వార్డులను వైసిపి కైవసం చేసుకోవడంతొ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బెహరా భాస్కరరావు నగరంలో ప్రముఖులను కలసి క్రృతజ్నతలు తెలిపారు. భాస్కరరావు తొ పాటు వార్డు నాయకులు ఉన్నారు.*

# విజయభాను సంపాదకీయం

## పట్టభద్రుల చైతన్యం

రాష్ట్రంలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఓటర్ల చైతన్యం వెల్లివిరిసింది. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ స్థానంలో 72.45 శాతం, వరంగల్- ఖమ్మం- నల్లగొండలో 76.35 శాతం పోలింగ్ నమోదైంది. నమోదు చేసుకున్న ఓటర్ల సంఖ్య పెరుగడమేకాదు, గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి దాదాపు రెట్టింపు ఓటింగ్ జరిగింది. 2015 ఎన్నికల్లో హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ స్థానంలో 37.72 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. వరంగల్- ఖమ్మం- నల్లగొండలో కొంచెం ఎక్కువగా 54.62శాతం పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కానీ ఈసారి ఈ రెండు స్థానాల్లోనూ, ఎండ తీవ్రత ఉన్నా, భారీ బ్యాలెట్ పేపర్లతో ఓటు వేయటానికి ఐదు నుంచి పది నిమిషాలు పడుతున్నా ఓటర్లు ఎంతో ఓపికతో బారులు తీరి తమ బాధ్యతను నిర్వర్తించారు. మహిళలు, వృద్ధులు సైతం సాయంత్రం ఐదు గంటలదాకా వరుసలో నిలబడి ఓటేయటం పెరిగిన చైతన్యానికి నిదర్శనం.

ప్రజాస్వామ్యానికి పునాది ఎన్నికలే. కొన్నాళ్లుగా సాధారణ ఎన్నికలతోపాటు స్థానిక ఎన్నికల దాకా అన్నింటిలో ఓటర్ల అనాసక్తి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. ప్రత్యేకించి చదువుకున్నవారు, నగరవాసులు ఓటేయవలసిన బాధ్యతను సరిగా నిర్వర్తించడం లేదనే విమర్శ ఉన్నది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా పెరిగిన అవగాహన ఓటింగు సరళిలో మార్పు తీసుకొచ్చింది. తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతిన్నాయనే అభిప్రాయం ఏర్పడినప్పుడల్లా ప్రజలు అప్రమత్తం కావడం ప్రతి దశలో గమనిస్తూనే ఉన్నాం. ప్రస్తుత భారీ పోలింగ్‌తో బెంబేలెత్తిన కొందరు అక్రమాలు జరిగాయనే రొడ్డకొట్టుడు ఆరోపణలే చేయడం, వాస్తవాన్ని గుర్తించలేకపోవడమే. స్వరాష్ట్రంలో స్వీయ పాలనా ఆకాంక్షలు వయోభేదం లేకుండా అందరినీ ముందుకు నడిపిస్తున్నాయనేది కండ్లముందు కనిపిస్తున్న వాస్తవం.

ప్రజాస్వామ్యంలో ప్రజల విజ్ఞతకు తగిన ప్రభుత్వం ఏర్పడుతుందంటారు. ఉద్యమించి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించుకోవడం కోసం ప్రజలు ప్రతి అంశంలోనూ చొరవచూపుతున్నారు. అది ఈ పట్టభద్రుల ఎన్నికల్లోనూ స్పష్టమైంది. ఈ చొరవను బంగారు తెలంగాణ నిర్మించుకోవడంలోనూ చూపించాలి. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరించాలి. అమెరికా ఆధ్యాత్మికవేత్త జేమ్స్ ఫ్రీమన్ క్లార్క్ అన్నట్లు- రాజకీయ నాయకులు రాబోయే ఎన్నికల కోసం ఆలోచిస్తే, రాజనీతిజ్ఞుడు రాబోయే తరాల కోసం ఆలోచిస్తాడు. ప్రభుత్వ ప్రణాళికలను సాకారం చేయడంలో పట్టభద్రుల పాత్ర కీలకమైనది. ఎన్నికలలో పాల్గొనడం ద్వారా వ్యక్తపరిచిన చైతన్యాన్ని పట్టభద్రులు మరింత ముందుకు తీసుకుపోవాలి. భవిష్యత్ తరాల కోసం తమ శక్తియుక్తులను వినియోగించాలి.

## మృతుల కుటుంబాలకు 10 వేలు ఆర్థిక సహాయం

### - సర్పంచ్ శాంతి సూరి అప్పారావు



అనకాపల్లి... గ్రామ ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సాలాపు శాంతి సూరి అప్పారావు అన్నారు. మండలంలోని అక్కిరెడ్డిపాలెం గ్రామంలో పంచాయితీ ఎన్నికల్లో ఆ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఆమె అమలు చేయడం ప్రారంభించారు. ఇందులో భాగంగానే అక్కిరెడ్డిపాలెం పంచాయితీ పరిధిలో సోమవారం మరణించిన సాలాపు అప్పలకొండమ్మ, బార్య శివ లక్ష్మిల దహన ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు చొప్పున ఇద్దరికి 10వేలు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్ యువజన సభ్యులు, వార్డు మెంబర్లు, గ్రామంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అనంతగిరి, చిలకలగెడ్డ నుంచి మైధాన ప్రాంతాలకు తరలిపోతున్న ఇసుక



అనంతగిరి : మండలం లో గల చిలకల గెడ్డ పంచాయతీ పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాలపై వైస్ ప్రెసిడెంట్ వార్డ్ నెంబర్లు పంచాయతీ సెక్రెటరీ మేడం కి సర్పంచ్ కిఫిర్యాదు చేయడం జరిగింది 1/70 చట్టానికి తూట్లు పొడుస్తున్నారు ఇసుక మైదాన ప్రాంతంలో తరలించడం వలన చిలకల గెడ్డ పంచాయతీలో ఇసుక లేక ఇల్లు కట్టుకోవడం, సిసి రోడ్లు, నిర్మించడం లేకుండా ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది పలుమార్లు అనంతగిరి తహసీల్దారు కి ఫిర్యాదు చేసినా ఆయన ప ట్టించుకోవడం లేదు అని తెలిపారు రాబోయే రోజుల్లో ఇల్లు కట్టుకోవాలంటే చాలా కష్టంగా మారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వార్డ్ నెంబర్లకు వైస్ ప్రెసిడెంట్ నకు చిలకలగెడ్డ ప్రజలు నిలదీసి ఆగడం జరిగింది వార్డ్ నెంబర్లు వైస్ ప్రెసిడెంట్ ప్రజలు పంచాయతీ ఆఫీస్ వద్ద భేటీ అయి ఇసుక దందా ఇంతటితో ఆగకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తత చేస్తామని వైస్ ప్రెసిడెంట్. సోకిల,కొండమ్మ హెచ్చరించారు కార్యక్రమంలో సర్పంచ్ మజ్జి అప్పారావు వైస్ సర్పంచ్ కొండమ్మ వార్డ్ నెంబర్ గౌరి. లక్ష్మి తదితరులు వార్డ్ నెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు,

## తిరుపతి ఉప ఎన్నికలో 3 లక్షల మెజార్టీ సాధిస్తాం



అమరావతి: తిరుపతి ఉప ఎన్నికలో కూడా రికార్డ్ సృష్టిస్తామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 3 లక్షల వరకు మెజారిటీ సాధిస్తామన్న నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి లోక్‌సభ పరిధిలోని అన్ని మున్సిపాలిటీల్లోనూ భారీగా గెలిచామని తెలిపారు. సీఎం జగన్ పరిపాలన వల్లే ఈ ఫలితాలన్నీ రాబోతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని కేసులు క్లియర్ అయ్యాయని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.

ఇప్పుడు ఎస్‌ఈసీ వెంటనే జెడ్పీ, ఎంపీటీసీ ఎన్నికలు పెట్టాలని కోరుతున్నానని పేర్కొన్నారు. అన్ని ఎన్నికలు ఈయన హయాంలోనే పూర్తి కావాలని కోరుతున్నట్లు చెప్పారు. కేవలం 6 రోజుల్లో ఎన్నికలు పూర్తవుతాయని, ఈ ఎన్నికలు పూర్తి చేస్తే మేం వాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేస్తామని వివరించారు. ఈనెల 18వ తేదీన జరిగే మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఇద్దరు డిప్యూటీ మేయర్లు, వైస్ చైర్మన్లను నియమిస్తామని, ఇందుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురాబోతున్నట్లు మంత్రి పెద్దిరెడ్డి చెప్పారు.

## పాడిరైతులకు అండగా హెరిటేజ్ డెయిరీ

### డెయిరీ జోనల్ మేనేజర్ వి దివాకర్ రావు



అచ్యుతాపురం : హెరిటేజ్ డెయిరీకి పాలు సరపరా చేసే పాడిరైతులకు డెయిరీ అండగా ఉంటుందని డెయిరీ జోనల్ మేనేజర్ వి దివాకర్ రావు అన్నారు . వెంకటాపురం గ్రామానికి చెందిన పాడిరైతు కిల్లాడి సన్యాసిరావు మృతి చెందడంతో మృతి ని కుటుంబానికి చెందిన కుమార్ కు రూ . 50 వేలు చెక్ ను ఆయన మంగళవారం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల అభివృద్ధికి డెయిరీ పాటుపడుతుందన్నారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎస్ మోహన్ , అచ్యుతాపురం శాఖ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు పాల సంఘం అధ్యక్షుడు మహాలక్ష్మి తదితరులు ఉన్నా రు .

## కవి సమయం

### తపన..! తాపత్రయమా..!

తపన మెందుకో..! యీ
తనువా..! తనువా!
తపనలేనిదే సృష్టికి
తేజస్సే లేదందువా! మనసా!
సంసారంలో తడిలేదని
సన్యాసిగా మారెందుకేనా!
తనువా.. తనువా..
బంగ్రి - బంగ్రి
భవంత్రీలు కడతావు
గట్లులల్లా జరిపి - జరిపి
భూములలా ఆక్రమిస్తావు
సంసారానికి ఒప్పగిస్తావు
నీలో చావతగ్గేకా!
నిన్ను బైటకుగెంటి
బిడ్డి పెట్టుకోమంటారు
చాతకాకపోతే - అనాధాశ్రమంలో
చేరిపోమనేందుకేనా తపన
చంద్రమండలంలో సరిహద్దులు కొలుస్తావు
పాతాళంలో ఏగని ఉందో!
పరిశోధనలు చేస్తావు
నక్షత్రాల వలయాన్ని చేజిక్కించుకుని
వెలుగును ప్రసాదిస్తావు మనసా!
చీకటి అయ్యేందుకేనా!
తనువా..! తనువా..! తపన

రచయిత
యల్.సిద్ధూ

## పంచాంగం

మాసం : ఫాల్గుణ; తిథి :చవితి రా. 9.3
భరణి పూర్తి (24-0)వ.సా. 4.32ల 6.18

బుధవారం
17 -02 -2021

a **మేషం** : మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.

b **వృషభం** : విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.

c **మిథునం** : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బ్యాంకు వ్యవహారాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి.

d **కర్కాటకం** : దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

e **సింహం** : విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొందగలుగుతారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

f **కన్య** : స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

g **తుల** : కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతత్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు.

h **వృశ్చికం** : ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది. i


**ధనుస్సు** : ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతత్రతా చికాకులు అధికమవుతాయి. కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

j **మకరం** : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధువుల రాకపోకలు అధికమవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

k **కుంభం** : స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

L **మీనం** : బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. ఎదుటివారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి.

## సన్మార్గమే నిర్ధేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. తేత్రాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

## సంకీర్తన



# భూగర్భ జల శాఖ స్వర్ణోత్సవ వారోత్సవాలు ప్రారంభం



శ్రీకాకుళం : భూగర్భ జల శాఖ స్వర్ణోత్సవ వారోత్సవాలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. భూగర్భ జలం, జల గణన శాఖ కార్యాలయంలో స్వర్ణోత్సవ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. భూగర్భ జలం, జల గణన శాఖ ఉప సంచాలకులు సి.ఎస్.రావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో భూగర్భ జలం, జల గణన శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. భూగర్భజల శాఖ ఏర్పడి 50 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శాఖ స్వర్ణోత్సవాలను జరుపుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కలిగించుటకు చర్యలు చేపట్టామన్నారు. 1970వ దశాబ్దానికి పూర్వం ప్రజలు ఎక్కువగా వర్షం మీద ఆధారపడే పంటలు పండించేవారని, అప్పుడప్పుడే నదులపై భారీ నీటిపారుదల పథకాలు రూపుదిద్దుకుంటున్నాయని చెప్పారు. భూగర్భ జల అన్వేషణ కొరకు ఆనాడు ప్రత్యేకమైన శాఖ లేనందున కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే 'జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా'నే ఈ అన్వేషణ చేస్తుండేదని, అలాగే రాష్ట్ర ప్రభుత్వంలోని వ్యవసాయ మరియు సహకార బ్యాంకుల ఆధ్వర్యంలో కూడా ఈ కార్యక్రమాలు జరుగుతుండేవని వివరించారు. భూగర్భజలాలను ఒక క్రమపద్ధతిలో అన్వేషించి వాటిని వెలికి తీసి రైతాంగానికి మేలు చేయడానికి ప్రత్యేకంగా ఒక శాఖ వుండాలనే ఉద్దేశ్యంతో 1971 మార్చిలో ప్రభుత్వం 'భూగర్భ జలశాఖ'ను ఏర్పాటుచేసిందని తెలిపారు. భూగర్భ జలాల శాఖ - రాష్ట్రంలో వున్న వివిధ శిలలను అధ్యయనం చేయటం, వాటిలో నిక్షిప్తమైన భూగర్భజలాన్ని అన్వేషించటం, భూగర్భ జలం సమృద్ధిగా వున్న రాతిపొరలను గుర్తించటం, భూగర్భజలం ఎంత లోతులో వుందో తెలుసుకోవటం, పరిశోధనాత్మక బోర్లు నిర్మించి ఏ రాతిపొరలు ఎంత నీరు అందిస్తాయో నిర్ధారించటం, భూగర్భ జలం సాగు యోగ్యంగా వుందా లేదా అని నాణ్యతను నిర్ధారించటం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతోందని ఆయన వివరించారు. యాభై ఏళ్ల సుదీర్ఘ పయనంలో భూగర్భజల శాస్త్రానికి సంబంధించి అనేక విజ్ఞానాంశాలను అందించిందని, సమాజాభివృద్ధికి ఎంతగానో తోడ్పడిందని పేర్కొన్నారు. శాఖ ద్వారా శాస్త్రానికి, సమాజానికి అందించిన సేవలు ఈ విధంగా ఉన్నాయన్నారు.

వివిధ లోతుల్లో వున్న యాక్విఫర్స్ ని గుర్తించిందని, నీటి సామర్థ్యాన్ని అంచనా వేసిందని, ఎప్పటికప్పుడు భూగర్భ జల వనరుల అంచనాలను రూపొందించిందని, భూగర్భ జల పరిరక్షణ, నియంత్ర ణలకు సలహాలను, సూచనలను అందించిందని చెప్పారు. వాటర్ లెవల్ అధ్యయనం కోసం పరిశీలక బావుల ఏర్పాటు చేయడం జరిగిందని, ఆధునిక పీజోమీటర్లు, టెలిమెట్రీ ఏర్పాటుకు వాటర్ లెవెల్ అధ్యయనం, భూగర్భ జలాల రీఛార్జి చేయాల్సిన ప్రాంతాలు గుర్తించుట, పద్ధతులు తెలుపుట, అభివృద్ధి కార్యక్రమాలు, భూగర్భజలాలపై చూపే ప్రభావాన్ని అధ్యయనం చేయటం, నీటి నాణ్యతను నిర్ధారించటం, సముద్రపునీరు భూమిలోకి చొచ్చుకురావటం వంటి ప్రత్యేక అంశాలను అధ్యయనం చేయటం జరిగిందని ఆయన వివరించారు. జీవనధార, జెఆర్ వై, మిలియన్ వెల్స్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాలలో భూగర్భ జల సర్వే నిర్వహించి బావుల నిర్మాణం కోసం స్థల ఎంపిక చేసి రైతులకు సేవలందించటం, సన్న, చిన్నకారు రైతులకు బోరు పాయింటు సర్వే నిర్వహించటం, సంక్షేమ శాఖలు అమలుచేసే కార్యక్రమాల్లో బోరు పాయింట్లు సర్వే చేయటం, సంక్షేమ శాఖలు కోరినప్పుడు రైతుల కోసం బోర్లు నిర్మించటం, వివిధ ప్రభుత్వ శాఖలకు సాంకేతికపరమైన సేవలందించటం, ఆర్.డబ్ల్యు. ఎస్., ఐడిసి వంటి ప్రభుత్వ రంగ శాఖలకు సర్వే నిర్వహించటం, చెక్ డ్యాములు, ఊట చెరువులు నిర్మాణానికి సర్వే చేయటం, వైఎస్ఆర్ జలకళ వంటి పథకాలకు రూపకల్పన చేయటం మొదలైనవి చేపడుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో భూగర్భజలాల శాఖ ఏడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



***అర్బన్ -2 ప్రొజెక్ట్ పరిధిలో మద్దిలపాలెం సెక్టారులో గల కె.ఆర్.ఎం. కాలనీ -2 అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపిఓ శ్రీలత ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ ఆర్. రాజ్యలక్ష్మి సూచనల మేరకు అంగన్‌వాడీ టీచర్ ఆర్. సుబ్బలక్ష్మి "పోషణ్ పక్వాడా"లో భాగంగా మెడిషన్, ప్లారెట్స్, యొక్క ఉపయోగాలు ఆర్. సుబ్బలక్ష్మిచెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సి.హెచ్. అలాఖ్య, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.***



# అనితర సాధ్యంకాని విజయం జగన్ కి ప్రజలు అందించారు

***లోక్‌త్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి***




విశాఖపట్నం : రాష్ట్రంలో పంచాయతీ, పురపాలక, కార్పొరేషన్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి రాష్ట్ర ప్రజలు అనితర సాధ్యం కాని స్థాయి లో విజయాలను అందించారని లోక్‌త్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పురపాలక, నగరపాలక, పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలు రాష్ట్ర చరిత్రలోనే గొప్ప ఫలితాలని,11 నగరపాలక సంస్థ ల తో పాటుగా 74 పురపాలక, నగర పంచాయతీలు సొంతం చేసుకోవడం పోలయిన ఓట్లలో 52.63 శాతం సాధించడం అసాధారణమైనదని, రాష్ట్రంలో అనేక కీలక సమస్యలు గా ఉన్న,అమరావతి,విశాఖపట్నం స్టీల్, దేవాలయాలపై దాడులు, పెరిగిపోతున్న గ్యాస్, డీజిల్, మూడు రాజధానులు,నిరుద్యోగ సమస్య తదితర అంశాలపై విసుగు తో ఉన్న ప్రజలు అన్నిటినీ పక్కకు పెట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలపడం చిన్న విషయం కాదని భీశెట్టి అన్నారు.

ఈ గెలుపులు ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరింత బాధ్యతలు పెరిగాయని రాష్ట్ర లో పంచాయతీ, పురపాలన లో అనేక సమస్యలు పరిష్కరించాలని ముక్యంగా పంచాయతీ, పురపాలక ప్రాంతాల్లో తాగునీరు సమస్యలు అధికంగా ఉన్నాయని,గడచిన 22 నెలల్లో ముఖ్యమంత్రి అందించిన పరిపాలన కు మద్దతు గానే ఈ గెలుపులు ఇచ్చారనే విషయం ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి మరువరాదని,ప్రతిపక్షం లేకపోతే ప్రజలే ప్రతిపక్షాలు ఉంటారని భీశెట్టి ప్రభుత్వం కి గుర్తు చేశారు.

# ప్రజలకు ఇంటింటి కీ బియ్యం పంపిణీ



అనంతగిరి : కొండిబ పంచాయతీ లింబగూడ, మరియు,మువ్వవలస గ్రామాల్లో బియ్యం ఇవ్వక గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పత్రికలలో వచ్చిన విషయం విధితమే దీనిపై అనంతగిరి తహసీల్దార్ వెంకటవరప్రసాద్ స్పందించి ఇంటింటికీ బియ్యం పంపిణీ చేయించి నందుకు తహసీల్దారు వెంకట వరప్రసాద్ కు గ్రామప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# బ్యాంకు ఉద్యోగస్తులకు సిఐటియు మద్దతు

భీమునిపట్నం: ప్రభుత్వ రంగ సంస్థల నటువంటి బ్యాంకులను ప్రైవేటు పరం చేయడానికి ఎట్టిపరిస్థితిలో వీల్లేదని! సిఐటియు ఆధ్వర్యంలో తగరప వలస బైపాస్ రోడ్డు వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు రవ్వ నర్సింగ్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు స్టీల్ ప్లాంట్ ఇతర సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేయడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని దీన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు రెండు రోజులుగా సమ్మె చేస్తున్న బ్యాంకు ఉద్యోగస్తులకు సిఐటియు అండగా నిలుస్తుందని భవిష్యత్తులో బ్యాంకు ఉద్యోగస్తులు ఏ కార్యక్రమం చేసినా సిఐటియు వెన్నుదన్నుగా నిలుస్తూ ఉందని ఆయన అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నేల అది రాము ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# అమరజీవి త్యాగం తెలుగు ప్రజల కు స్ఫూర్తి

**: ఆర్డీఓ ఎస్.మల్లిబాబు**



పెద్దాపురం : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజలకు స్ఫూర్తి నిస్తుం దని ఆర్డీవో ఎస్. మల్లిబాబు అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి రెవిన్యూ డివిజనల్ అధికారి ఎస్ మల్లిబాబు పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరుడైన మహోన్నత వ్యక్తిని కొనియాడారు, ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ నిర్వహణ అధికారి ఇంచార్జ్ రామ్ కుమార్, డిప్యూటీ తాసిల్దారు భాను కార్యాలయ సిబ్బంది తదితరులు నివాళు అర్పించిన వారిలో ఉన్నారు. అదేవిధంగా పెద్దాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనూ ఎంపీడీవో రమణ రెడ్డి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

# బొరిగుడ రోడ్డు నిర్మాణం పూర్తీ చేయాలి



అరకులోయ : మండలం మాదల పంచాయతీ బొరిగుడ గ్రామం తారు రోడ్డు పూర్తీ చేయాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగి.రామన్న ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు.2020 సంవత్సరంలో ముసిరిగుడ కూడలి నుంచి బొరిగుడ వరకు ఒక కిలో మీటర్ తారు రోడ్డు 80 లక్షల రూపాయలతో నిధులు మంజూరు అయ్యిందని, రోడ్డు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారని అన్నారు.దీని వలన అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు సోమేలి.ఆనంద్, పి.చరణ్,ఎన్.సింధునాధ్,ఎన్.రత్నం,పీ.జీవన్,కె.రాజ్ కుమార్,కె.పవన్ తదితరులు డిమాండ్ చేశారు.

**అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజన యువకుడు కూడ**

# వికాస్ రాజ్ ని మానవత్వంతో ఆదుకోండి

**ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ విలేకర్ల సేవా సంఘం.. విజ్ఞపి**



పాడేరు : పెదబయలు మండలం గోమంగి గ్రామానికి చెందిన కూడా వికాస్ రాజ్ , పేగు సంబంధిత వ్యాధితో గత సంవత్సర కాలం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్ల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆయన్ని పరామర్శించారు. వికాస్ వెంటనే కోలుకోవాలని కొంత నగదు ఆర్థిక సహాయం అందజేశారు. మానవత్వం తో ప్రతి ఒక్కరూ తమవంతు సహాయంగా ఆదుకోవాలని, ప్రభుత్వం, ఐటీడీఏ పీవో వెంటనే కూడా వెంటనే స్పందించి వికాస్ రాజ్ కు మెరుగైన ఉన్నత వైద్యం అందించి త్వరితగతిన కోలుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్ల సంక్షేమ సేవా సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో గిరిజన విలేకర్లల సంక్షేమ సేవా సంఘం కె. దుర్గారావు (ప్రెసిడెంట్) సి.రామచంద్రరావు (కార్యదర్శి) టి సునీల్ కుమార్. మోహన్ రావు. రాజు.తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంస్థలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు , ఉద్యమ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి




గుడివాడ వినియోగదారుల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వ సంస్థలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు , వినియోగ ఉద్యమ కార్యకర్తలు కూడా సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) పిలుపునిచ్చారు . మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని కన్స్యూమర్ అసోసియేషన్ ఫర్ అవేర్నస్ అండ్ ప్రొటెక్షన్ అధ్యక్షురాలు దారా కరుణశ్రీ కలిశారు . ప్రపంచ వినియోగదారుల దినోత్సవ బ్రోచర్‌ను , 2019 నూతన చట్టంపై అవగాహన కోసం ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ సాంప్రదాయ మార్కెట్లను పునాదిగా చేసుకుని వినియోగదారుల పరిరక్షణ చట్టం -1986 ను రూపొందించడం జరిగిందన్నారు . ప్రపంచీకరణ పర్యవసానంగా వ్యాపారాల స్వభావం , సరళి , విస్తృతి తదితరాల్లో అనూహ్యమైన మార్పులు సంతరించుకున్నాయన్నారు . ఫలితంగా వివిధ దేశాల్లో ఉన్న మార్కెట్ల మధ్య అనుసంధానం , పరిస్పర ఆధారం , ప్రపంచ సరఫరా చైన్లు ఆవిర్భవించాయన్నారు . అంతేగాక దీర్ఘకాలంగా చలామణిలో ఉన్న సాంప్రదాయ మార్కెట్ లను సవాళ్ళు చేసే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు . ఈ నేపథ్యంలో వినియోగదారుల పరిరక్షణ చట్టం -2019 ను తీసుకువచ్చారని , దీన్ని దేశంలో చలామణిలో ఉన్న సాంప్రదాయ , ఆన్ లైన్ , డిజిటల్ , ప్రత్యక్ష , మల్టీలెవల్ మార్కెట్లకు వర్తింపజేశారన్నారు . ఈ మార్కెట్లలో వస్తుసేవలను ప్రతిఫలం చెల్లించి వినియోగించుకుంటున్న వినియోగదారులు తమ సమస్యలను , వివాదాలను నూతన చట్టం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఏర్పడిందన్నారు . సేవలు పొందిన , వస్తువులను కొనుగోలు చేసిన ప్రాంతంతో నిమిత్తం లేకుండా వినియోగదారుల వివాదాల పరిష్కృత కమిషన్లో ఫిర్యాదులను దాఖలు చేసి న్యాయం పొందవచ్చన్నారు . ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలుపర్చాల్సి ఉందన్నారు . అప్పుడే వినియోగదారులకు సాధికారత చేకూరుతుందన్నారు . వినియోగదారుల్లో చైతన్యం ఉంటేనే నూతన చట్టం సమర్ధవంతంగా అమలవుతుందని , ఇందు కోసం తమవంతు కృషి చేస్తున్నామన్నారు . వినియోగదారుల్లో ఈ చట్టంపై అవగాహన కూడా కల్పిస్తున్నామన్నారు . వినియోగదారుల హక్కులకు సంబంధించి కొత్త చట్టంలో 107 సెక్షన్లు ఉన్నాయన్నారు . గతంలో జిల్లా ఫోరంలో కేవలం రూ .20 లక్షలు వరకు మాత్రమే నష్టపరిహారం పరిమితి ఉండేదని , కొత్త చట్టం వల్ల రూ.కోటి వరకు పొందవచ్చన్నారు . రాష్ట్రస్థాయిలో రూ . 10 కోట్ల వరకు జాతీయస్థాయిలో రూ . 10 కోట్ల పైబడి నష్టపరిహారం పొందే వీలును కల్పించారన్నారు.

ముఖ్యంగా వినియోగదారుల స్వేచ్ఛను పెంచే విధంగా నూతన చట్టంలో కొత్త సెక్షన్లను రూపొందించారని మంత్రి కొడాలి నాని చెప్పారు . అనంతరం కన్స్యూమర్ అసోసియేషన్ ఫర్ అవేర్నస్ అండ్ ప్రొటెక్షన్ అధ్యక్షురాలు దారా కరుణశ్రీని ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో సీఏపీ కార్యదర్శి శ్రీనివాసరావు , ట్రెజరర్ లక్ష్మణ్ , సభ్యులు సిరి , సాయి ప్రవంత్ , రవి తదితరులు పాల్గొన్నారు .

# టిడిపి ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు120 వ జయంతి



భీమునిపట్నం : అమరజీవి పొట్టి శ్రీరాములు 120వ జయంతిని పురస్కరించుకుని భీమిలి బీచ్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి జి.వి.ఎమ్.సి.3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు సంయుక్తంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనకోసం, తెలుగువారికందరికీ ఒక రాష్ట్రం ఉండాలని 28 రోజులు నిర్విరామంగా ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన మహానుభావుడు పొట్టి శ్రీరాములని అన్నారు. నేడు తెలుగు వారికి ఒక రాష్ట్రం ఏర్పడుటకు గాని, దేశంలో తెలుగు వారికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చిందంటే ఆనాడు మహానుభావులు పొట్టి శ్రీరాములు నాటిన బీజమని చెప్పారు. ఇలాంటి మహోన్నతమైన వ్యక్తి తెలుగువారిగా పుట్టడం, ఆయన జన్మించిన ఈనేలపై మనం జీవించడం మన అదృష్టమని గంటా అప్పలకొండ అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ దేశంలో హిందీ భాష తరువాత ఎక్కువగా తెలుగు మాట్లాడేవారు ఉండటం వలన తెలుగువారికి ఒక ప్రత్యేకమైన రాష్ట్రము ఉండాలని కంకణం కట్టుకొని అలుపెరగని పోరాట యోధుడిలా నిర్విరామంగా 28రోజులు కఠోరమైన ఆమరణ నిరాహారదీక్ష చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లాజి, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, కంచెర్ల కామేష్, దాసరి వెంకటేష్, గండిబోయిన పోలిరాజు, వాడపల్లి వంశీ, వియ్యపు పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.



***91 92 కార్పొరేటర్లు బెహర స్వాతి,కుంచె జోత్సన లను వార్డులలో వాలంటీర్లలు ఆర్పీలు అభినంధనలతో ముంచెత్తారు ముందుగా స్వాతి జోత్సన లతో కేకు కట్ చేయించారు కార్యక్రమంలో అధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.***

# 671 మందికి నిర్మాణ రంగంలో శిక్షణ

మాకవరపాలెం : జిల్లాలో 671 మందికి నిర్మాణ రంగంలో శిక్షణ ఇస్తున్నామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి చాముండేశ్వరరావు చెప్పారు. స్థానిక నాక్ శిక్షణ కేంద్రంలో ప్రారంభమైన ప్లంబర్, తాపీమేస్త్రీలు, ఎలక్ట్రీషియన్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 671 మంది ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, మేస్త్రీలకు గాజువాక, విశాఖపట్నం, మాకవరపాలెంలోని నాక్ కేంద్రాల్లో శిక్షణలు ప్రారంభించామన్నారు. శిక్షణను ప్రారంభించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రవికుమార్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్‌లో భాగంగా 2024 నాటికి ప్రతీ ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా ఈ శిక్షణలు ఇస్తున్నామన్నారు. నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజేష్, సిబ్బంది ఉన్నారు.

# 120 కేజీల గంజాయి పట్టివేత



గొలుగొండ : కారులో అక్రమంగా తరలిస్తున్న 120 కేజీల గంజాయిని పట్టుకున్నామని గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు తెలిపారు. మండలంలో చీడిగుమ్మల పోలవరం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కార్‌లో గంజాయి పట్టుబడిందన్నారు.

గంజాయితో ప్రమేయం ఉన్న తూర్పుగోదావరి జిల్లా అడ్డతీగలకు చెందిన అక్కపల్లి సుధాకర్(31), డౌనూరుకు చెందిన సతీష్(20)లను అరెస్టు చేయడం జరిగిందన్నారు.

# మూడు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ప్రాథమిక స్థాయి పరీక్ష ప్రారంభం



చోడవరం : - ప్రభుత్వ పాఠశాలల్లో మూడు నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రాథమిక స్థాయి పరీక్షలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల అభ్యసన స్థాయి తెలుసుకునేందుకు విద్యా శాఖ ఆదేశాల మేరకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు.3, 6, 7 తరగతుల విద్యార్థులు తెలుగు, ఆంగ్లం అక్షరాల గుర్తించడం, పదాలు, వాక్య నిర్మాణం పై మౌఖిక పరీక్ష నిర్వహించి, విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేందుకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన చేస్తారు. నవంబర్ 14 నాటికి ప్రతి ఒక్క విద్యార్థి కూడా తెలుగు, ఆంగ్లభాషపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందిస్తారు. చోడవరం లోని మండల పరిషత్ ఆదర్శ పాఠశాల మెయిన్ స్కూలు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షలను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు డి వసంత, సి ఆర్ పి కె వి ఎం నాయుడు పరీక్షలను మంగళవారం పర్యవేక్షించారు. ఈనెల 16, 17, 18 మూడు రోజులపాటు మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

# కేజిహెచ్‌లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ**



కొయ్యూరు : కేజిహెచ్‌లో మెరుగైన వైద్య సేవలు అందించాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ అన్నారు. మంగళవారం కేజిహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజన ప్రాంతం నుంచి వచ్చిన రోగులను సందర్శించి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గతంలో మాదిరిగా ఇప్పుడు గిరిజన రోగులకు సదుపాయాలు సరిగా అందటం లేదని ఎక్కువ మంది ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో మందులు బయట కొనుక్కోమంటున్నారని, అలాగే కొన్ని అత్యవసరంగా చేయాల్సిన పరీక్షలకు కూడా రోగులే భరించాలని అంటున్నారని బాధను వ్యక్తం చేశారు. రోగులకు అందించే భోజనం కూడా నాణ్యత లేకుండా ఉంటుందన్నారు. సంజీవని మందుల సరఫరా కూడా గతంలో లేదన్నారు. కేవలం ఆరోగ్యశ్రీ ద్వారానే ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందని, అయితే అనేక మంది గిరిజనులకు ఈకేవైసి చేయించనందునే అత్యవసర పరిస్థితుల్లో డబ్బులు లేక ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంని అన్నారు. ఈ విషయాలన్నింటిని పాడేరు ఐటిడిఏ పిఒ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. వైయస్.జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని చోట్లా ప్రజలకు అసౌకర్యాలే ఏర్పడుతున్నామని దీనిని ప్రజలంతా గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అరకు జిల్లా ఎస్టీ మోర్చ ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు, రవి, సురేష్, మచ్చల మంగతల్లి పాల్గొన్నారు.

# సైకిల్ యాత్ర విజయవంతం కావాలి

## - జిల్లా కలెక్టర్ జె.నివాస్ --

శ్రీకాకుళం : రెడ్ క్రాస్ సంస్థ శత జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లాలో ప్రారంభమైన సైకిల్ యాత్ర విజయవంతం కావాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఆశాభావం వ్యక్తం చేసారు. రెడ్ క్రాస్ సంస్థ శత జయంతిని పురష్కరించుకొని స్థానిక 80 అడుగుల రహదారి వద్ద సైకిల్ యాత్ర కార్యక్రమాన్ని జిల్లా రెడ్ క్రాస్ సంస్థ మంగళవారం ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్ర రెడ్ క్రాస్ ఛైర్మన్ ఏ.శ్రీధర్ రెడ్డితో కలిసి సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ వంద సంవత్సరాల ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సేవా దృక్పథంతో పనిచేయడంలో రెడ్ క్రాస్ సంస్థ ముందంజలో ఉంటుందని కొనియాడారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో రెడ్ క్రాస్ సంస్థ వాలంటీర్లు అందించిన సేవలు అనిర్వచనీయమని, సేవా దృక్పథంతో అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. ముఖ్యంగా కోవిడ్ తో మృతిచెందిన వారిని వారి బంధువులు సైతం ముందుకురాని సమయంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి వారి అంత్యక్రియలు నిర్వహించిన సంగతిని కలెక్టర్ గుర్తుచేసారు. అలాగే వలస కార్మికులు భోజనాలు లేకుండా ఉన్న సమయంలో భోజనాలు అందించారని చెప్పారు. కోవిడ్ పేషెంట్ల కొరకు ప్లాస్మా అవసరమని జిల్లా ప్రజలకు పిలుపునివ్వగా రెడ్ క్రాస్ ముందు వరుసలో ఉండి ప్లాస్మాదానం చేసారని కలెక్టర్ తెలిపారు. ఇవేకాకుండా హోమ్ ఐసోలేషన్లో ఉండే కోవిడ్ పేషెంట్లకు మెడికల్ కిట్లు అందజేశారని కొనియాడారు. రక్తదానం చేయడంలోనూ, రక్తదానం సేకరించడంలోనూ రెడ్ క్రాస్ సంస్థ ముందంజలో ఉంటుందని చెప్పారు. రెడ్ క్రాస్ సంస్థ ఇటువంటి కార్యక్రమాలతో పాటు సామాజిక కార్యక్రమాలను కూడా విజయవంతంగా నిర్వహిస్తుందని కలెక్టర్ చెప్పారు. ఇన్ని కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నట్లే ఈ సైకిల్ యాత్ర కూడా విజయవంతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్ మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరత ఎక్కువగా ఉందని, అత్యవసరాలకు సరిపడా రక్తనిధి నిల్వలు లేవని, కావున యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం వలన మరింత ఆరోగ్యంగా ఉంటారని గుర్తుచేసారు. రక్తదానంపై చాలామందికి అపోహలు ఉన్నాయని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నవారు ప్రతీ 6 మాసాలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని యస్.పి తెలిపారు.రాష్ట్ర రెడ్ క్రాస్ ఛైర్మన్ ఏ.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో క్యాన్సర్ ఆసుపత్రి లేదని, త్వరలో శ్రీకాకుళంలో క్యాన్సర్ హాస్పిటల్ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# సిహెచ్.నాగాపురంలో పొలంబడి కార్యక్రమం



గొలుగొండ : గొలుగొండ మండలం సిహెచ్.నాగాపురం ఆర్‌బికే పరిధిలో మంగళవారం జాతీయ ఆహార భద్రత మిషన్, పొలంబడి కార్యక్రమాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి టి.మధుసూదనరావు, జిల్లా వనరుల కేంద్రం(డిఆర్‌సి) నుంచి వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు రబీ సాగులో ఉన్న పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తూ పురుగు మందులు అధికంగా వాడటం వల్ల జీవరాశులుకు, వాతావరణ మునకు హానికలిగిస్తుందని అవగాహన కల్పిస్తూ ఎరువులు కూడా ఎక్కువ వాడటం వల్ల పంటపై అధిక శాతం పురుగులు హాని తలపెడుతుందన్నారు. నేలసారవంతవం కోల్పోతుందని తెలియజేశారు. రైతు భరోసా కేంద్రంలో అమలు చేస్తున్న వివిధ పథకాలైన వైయస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్, వ్యవసాయ యాంత్రీకరణ, కీయోస్క్ ద్వారా నాణ్యమైన, సబ్సిడితో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో నాగాపురం గ్రామ సర్పంచ్ యలమంచిలి రఘురామ్, ఏఇఒ రాజారావు, సురేష్, విఎఎ ప్రసన్న, రైతులు పాల్గొన్నారు.

# రహదారులు మరియు రవాణ మంత్రిత్వ శాఖ పపంచ బ్యాంక్ ప్రజాభిప్రాయ సేకరణ




అరకు లోయ : మండలంలోని కొత్త బళ్ళగుడా. బెంజ్ పూర్. ప నీ రంగిని. లిటిగూడ. రవళి గూడ. బోసు బిడ్డ. కంట బౌన్స్ కూడా. ఎండపల్లి వలస. అరకు. పరిసర గ్రామాల గిరిజన వ్యవసాయ రైతుల భూములను ఎన్ హెచ్ 5 రోడ్డు కారణంగా నష్టపోతున్న రైతులను రహదారుల మరియు ప్రపంచ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ప్రజా అభిప్రాయ సేకరణ బుధవారం అరకు లోయ తాసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించారు నిజంగా మాట్లాడిన ఆయన నష్టపోతున్న భూములను. ఇళ్లను. షాప్ లను. గుర్తించి పై అధికారుల దృష్టికి ఆర్ డి ఓ తాసిల్దార్ ల నుంచి ఇండియా పరుస్త మన్నారు రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న అధికారులు తమఅభిప్రాయం మేరకే జరుగుతోందని పై అధికారుల దృష్టికి తెలియపరిస్తే మని అన్నారు

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్యాంప్రసాద్ ఆర్ ఐ మోహన్ విఆర్వోలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# గింజర్తిలో బెల్టుషాపుపై దాడి 54 మద్యం సీసాలు స్వాదీనం



కొయ్యూరు : కొయ్యూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో గల గింజర్తి గ్రామంలో బెల్టు షాపులపై దాడి చేసినట్లు కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బెల్టు షాపుపై దాడి చేసి 54 మందు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బెల్టు షాపు నిర్వాహకుడు వీర వెంకట సత్యనారాయణను అదుపులో తీసుకొని రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు. గ్రామాల్ల ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# కడుపులో రాళ్లు పడితే..!

**- పిత్తాశయంలో కదలికలు మందగిస్తాయి**

**- కడుపులో రాళ్లను తొలగించడమే పరిష్కారం**


**- రాళ్లు ఎక్కువగా ఉంటే జీర్ణం కాదు**

**- పిత్తాశయ గోడల్లో వాపు వస్తుంది**

ఇటీవల కాలంలో కడుపులో రాళ్లు పడటం అన్నది కామన్‌గా మారింది. ఈ మధ్య చిన్న పిల్లల్లో కూడా ఈ సమస్యను గుర్తించటం జరుగుతోంది. తీవ్రమైన కడుపు నొప్పితో బాధ పడుతున్న వారిలో ఈ సమస్య కనిపిస్తోంది. జీర్ణ వ్యవస్థలోని పిత్తాశయం (గాల్ బ్లాడర్), క్లోమం (పాన్ క్రియాజ్) వంటి భాగాల్లో ఈ రాళ్లు ఏర్పడుతుంటాయి. ఈ రాళ్లతో వచ్చిన అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. ఈ రాళ్లను బట్టి చికిత్స ఆధారపడి ఉంటుంది. రాళ్లను తొలగించటం అన్నది అంతిమ పరిష్కారం అని గుర్తుంచుకోవాలి.

పైత్యరసంలోని కొలిసిస్టిన్ ఎక్కువగా ఏర్పడి నప్పుడు ఇబ్బంది ఏర్పడుతుం ది. దీంతో పాటు పిత్తాశయంలో వాపు ఏర్పడే అవకాశం ఉంటుం ది. దీన్ని కొలిసిస్టిటిస్ అని వ్యవహరిస్తారు. నొప్పి తీవ్రత ద్వారా దీన్ని గుర్తించవచ్చు. కుడి వె%పు పై భాగంలో ఇది మొదలవుతుంది. తర్వాత కుడిపైపు స్కా ప్యులా ఎముక ఉండే చోటికి వ్యాపించవచు. చాలాసార్లు వేపుళ్లు, నూనె దినుసులు, జంక్ ఫుడ్ తిన్న తర్వాత తలెత్తుతుంటుంది. కొద్ది పా టి జ్వరం, డయేరియా, వాంతులు, నాసియా వంటి లక్షణాల్ని కూడా గమనించవచ్చు. కొన్ని సార్లు పిత్తాశయం గోడల్లో వాపు గమనించవ చ్చు. తీవ్రమె%న కేసుల్లో నెక్రోసిస్, గోడల్లో ధ్వంసం జరగటాన్ని చూడవచ్చు. గోడలు వాపు ఏర్పడిన పరిస్థితిని సాధారణ కొలిసిస్టిటిస్‌గా వ్యవహరిస్తారు. తర్వాత కాలంలో పిత్తాశయం లో కదలికలు బాగా మందగిస్తాయి. వ్యాధి ముదిరిన దశను తీవ్రతర కొలిసిస్టిటిస్‌గా చెబుతారు.

ఇక క్లోమం విషయానికి వస్తే .. క్లోమంలో స్రవించే ఎంజైమ్‌లు పేగుల్లోకి వచ్చి అక్కడ ఆహారాన్ని జీర్ణం చేయాల్సి ఉంటుంది. కొన్ని సార్లు ఈ ఎంజె%మ్‌లు క్లోమంలోనే ఉండి పోయి అక్కడ పనిచేయటం మొదలు పెడతాయి. ముఖ్యంగా ట్రిప్సిన్ ఇటువంటి పనులకు పాల్పడుతుంది. దీంతో క్లోమం లోపలి గోడలు పాడె% పోతాయి. క్రమంగా మొత్తం క్లోమం దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. దీన్నే పాన్‌క్రియాటిస్‌గా వ్యవహరిస్తారు. ఇక, రాళ్ల సమస్య పెద్దదిగా అయినప్పుడు ఇతర జీర్ణ భాగాలకు ఇబ్బది తలెత్తవచ్చు. కొన్ని సార్లు క్లోమంలో కాల్సియం డిపాజిట్లు ఎక్కువగా పేరుకొని పోతే రాళ్లుగా మారతాయి. ఇవి జీర్ణ రసాల్ని అంటే ఎంజైమ్‌ల స్రావాన్ని అడ్డుకొనుట ద్వారా సమస్యల్ని తెచ్చి పెడతాయి. తీవ్రమైన నొప్పితో పేషంట్లు బాధ పడతారు.




పిత్తాశయంలో రాళ్లను గుర్తించాక అది ప్రాథమిక దశలో ఉందా, లేక వ్యాధి తీవ్రం అవుతోందా అన్నది తేల్చుకొంటారు. చాలా ప్రాథమిక దశ అయినప్పుడు మందులతో వాటిని కరిగించేందుకు యత్నిస్తారు. లేని పక్షంలో కొలిసిస్టెక్టమీ అనే ఆపరేషను అవసరం అవుతుంది. పూర్వం కడుపుని కోసి ఈ ఆపరేషను చేయాల్సి వచ్చేది. ఇప్పుడు లాపరోస్కోపీ విధానంలో ఇది చాలా సురక్షితంగా, తేలికగా మారింది. చాలా సార్లు పిత్తాశయాన్ని తొలగించటమే అంతిమ పరిష్కారం అవుతుంది. క్లోమంలో రాళ్లను కరిగించటానికి లిథో ట్రి ప్సీ టెక్నిక్‌లను ఉపయోగిస్తారు. ఆధునిక టెక్నాలజీ సాయంతో దీన్ని సురక్షితంగా తేలిగ్గా పూర్తి చేయవచ్చని గుర్తుంచుకోవాలి. ఇది ఆధునిక టెక్నాలజీ తో కూడిన ఆపరేషన కాబట్టి నిపుణులె%న సర్జన్‌లతో చేయించుకోవటం మేలు.

మానవ శరీరంలో అతి చిన్న భాగాల్లో ఒకటిగా పిత్తాశయంను చెప్పుకోవచ్చు. కడుపులో కుడి వైపున పై భాగంలో ఇది అమరి ఉంటుంది. కాలేయానికి కింది భాగంలో ఉండే సంచీ వంటి భాగం ఇది. ఒక రకంగా చెప్పాలంటే కాలేయానికి అనుసంధానంగా వ్యవహరించే భాగం అనుకోవచ్చు. కాలేయం నుంచి స్రవించే పైత్య రసం తాత్కాలికంగా నిల్వ ఉండే సంచీ వంటి భాగమే పిత్తాశయం. పైత్య రసంలో వాస్తవానికి ఎటువంటి ఎంజైములు ఉండవు. కానీ, జీర్ణక్రియకు సహక రించే కొలెస్టిరాల్, బైలి రుబిన్ అనే పదార్థాలు ఇందులో ఉంటాయి. పైత్య రసం పిత్తాశయంలో ఎక్కువగా నిల్వ ఉన్నప్పుడు కొలిస్టిరాల్‌కానీ, బైలిరుబిన్ కానీ ఎక్కువగా పేరుకొని పోతుంది. అటువంటప్పుడు ఈ పదార్థాలు ఘన రూపంలోకి మారి రాళ్లుగా పరిణామం చెందుతాయి. కొలిస్టిరాల్ కానీ రాళ్లుగా మారితే కొలిస్టిరాల్ రాళ్లు అనీ, బైలిరుబిన్ ఘన పదార్థంగా మారితే పిగ్మెంట్‌రాళ్లు అని వ్యవహరిస్తారు. పైత రసం లో ఇతర పదార్థాల శాతం పెరిగిపోయినా ఇది తలెత్తవచ్చు. కాలేయ వ్యాధులు, రక్త ప్రస రణ వ్యాధులు తలెత్తినప్పుడు కూడా రాళ్లు వస్తుంటాయి. రాళ్లతో నేరుగా వచ్చే ప్రమాదం కంటే ఇతర సమస్యలతో ఇబ్బందులు ఉంటాయి.

# గుండె జబ్బులను నివారించే వ్యాయామాలు

మీకు గుండెజబ్బులు వస్తాయేమోనన్న భయం ఉందా? వాటిని రాకుండా చేయాలన్నది మీ సంకల్పమా? కనీసం వీలైనంత ఆలస్యం చేయాలన్నది మీ ఉద్దేశమా? అయితే ఈ కింద పేర్కొన్న వ్యాయామాల్లో ఏదో ఒకటి చేయండి. అవన్నీ గుండెజబ్బుల (కార్డియో వాస్క్యులార్ డిసీజెస్) ను ఎదుర్కోగల సామర్థ్యం ఉన్నవే. ఈతను మినహాయిస్తే వాటిలో చాలావరకు ఇంట్లోనే చేయవచ్చు. ఎవరి సహాయం లేకుండానే చేసుకోవచ్చు. అవి గుండెజబ్బులను నివారించడమే కాదు. కండరాలను దృుఎఢతరం చేస్తాయి. అదనపు క్యాలరీలను నశింపజేస్తాయి. వీటిని వారంలో కనీసం నాలుగు నుంచి ఐదు రోజుల వరకు రోజూ 75 నిమిషాల పాటు చేయండి. గుండెజబ్బుల నివారణ చాలావరకు ష్యూర్. ఆరోగ్యం గ్యారంటీ.

**ఈత**

ఈత విశిష్టత ఏమిటంటే... అది విశ్రాంతినిస్తూ కూడా వ్యాయామాన్నిస్తుంది. రన్నింగ్‌లో అలిసేంతగా ఈతలోనూ అలసిపోవచ్చు. కానీ రన్నింగ్‌లో ఒంటిపై (ముఖ్యంగా కాళ్లపై) పడ్డ భారం ఈతలో పడదు. అయినప్పటికీ రన్నింగ్‌లో ఉన్నంత ప్రయోజనం ఈతతోనూ ఉంటుంది.

కానీ మళ్లీ చురుగ్గా వ్యాయామం మొదలుపెట్టగానే గుండె నుంచి శరీరంలోని అన్ని అవయవాలకూ మిగతా వ్యాయామాలు చేస్తే ఎంత రక్తం వెళ్తుందో... ఈతలోనూ అంతే వెళ్తుంది. దీనికి కారణం ఒక్కటే. మన శరీరాన్ని నీళ్లలో ప్రవేశపెట్టగానే మనపై పనిచేసే భూమ్యాకర్షణశక్తి తగ్గుతుంది. అందుకే మామూలుగా ఉన్నప్పుడు గుండెకు విశ్రాంతి. మళ్లీ చురుగ్గా ఈదడం మొదలుపెట్టగానే కండరాలపై భారం పడకుండానే ఎంతో శక్తిని వెచ్చించాల్సి వస్తుంది.

**వేగంగా మెట్లెక్కడం**

ఇది ఏ ఉపకరణాలూ లేకుండా ఇంట్లోనే చేయదగ్గ మరో వ్యాయామం. మన దగ్గర స్కిప్పింగ్ చేయడానికి తాడు వంటి ప్రాథమిక వనరులు లేవనుకోండి. ఇక చేయాల్సిందల్లా వేగంగా ఇంట్లోని మెట్లు ఎక్కుతూ, దిగుతూ ఉండటమే. దాంతోనూ చాలావరకు శరీరానికి వ్యాయామం సమకూరుతుంది.

**ట్రెడ్‌మిల్**

ట్రెడ్‌మిల్‌ను ఇంటి దగ్గర కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. దీనిపై నడవడం లేదా నెమ్మదిగా పరుగెత్తడం చేయవచ్చు. జిమ్‌కు వెళ్లి కొత్తగా వ్యాయామం చేయడానికి బిడియపడేవారు దీన్ని ఇంట్లోనే సమకూర్చుకుంటే ఎప్పటికీ వ్యాయామం చేసుకోవచ్చు.

**స్కిప్పింగ్**

మీ స్కిప్పింగ్ రోప్ పొడవు సరిగా ఉందా లేదా చూడటానికి ఒక చిన్న సూచన. తాడును మీ అరికాలి కింద అదిమి పెట్టి ఉంచండి. తాడు చివరలను ఇరువైపులా రెండు చేతులతో పట్టుకోండి. తాడు పొడవు రెండు వైపులా సమానంగా ఉండేలా చూస్తూ... అది ఇరువైపులా మీ భుజాలకు కాస్త కింద, దాదాపు బాహుమూలాల వద్ద ఉందేమో చూడండి.

అలాగైతే ఆ తాడు మీరు ఆడేందుకు (స్కిప్పింగ్ చేసేందుకు) సరైన పొడవు ఉన్నట్లు అర్థం. తొలుత 30 సెకన్లు, ఆ తర్వాత ఒక నిమిషం... అలా రోజూ ఐదు సెట్స్ చేయడం కొనసాగిస్తూ పొండి.

**మిగతా అంశాలు**

గుండెజబ్బులను నిరోధించేందుకు వ్యాయామం అన్నది కేవలం ఒక అంశం మాత్రమే. దాంతోనే అంతా సంపూర్ణం కాదు. ఇక గుండెజబ్బులను అసలు రాకుండా ఉంచుకోవాలంటే అవసరమె%న మిగతా అంశాలు : రక్తపోటును పూర్తిగా అదుపులో ఉంచుకోవాలి. ఎప్పుడూ పొగతాగకూడదు. ఆ అలవాటు ఉంటే తక్షణం మానేయాలి. డయాబెటిస్‌ను దరిచేరనివ్వకూడదు.

# వేద ఘోషతో ప్రతిధ్వనించిన మబగాం

**- ధర్మాన సోదరుల తండ్రి శత జయంతి ఉత్సవాలు ప్రారంభం**

**- హాజరైన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, ధర్మాన ప్రసాదరావు, ధర్మాన రామ్ దాస్ కుటుంబసభ్యులు**









శ్రీకాకుళం/పోలాకి : ఉప ముఖ్య మంత్రి ధర్మాన కృష్ణ దాస్, సీనియర్ శాసన సభ్యులు ,పూర్వ రెవెన్యూ మంత్రి ప్రసాదరావు తండ్రి రామలింగం నాయుడు శత జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమ య్యాయి.తిరుమల వేద పాఠశాల అధ్యాపకులు, ఉత్తరాంధ్ర వేద పండితులు , నాలుగు వేదాలు పఠిం చారు.

21 మంది వేదపండిత ఋత్విక శ్రేష్టుల, ఘనాపాటి ల ఆశీర్వాదాలు మధ్య జ్యోతి ప్రజ్వలనలతో మబగాం లో ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. అంతకు ముందు రామలింగం నాయుడు ఏకైక కుమార్తె కృష్ణ వేణి జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. తాత స్వర్గీయ శ్రీ రామలింగ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మనుమలు ధర్మాన రామలింగం నాయుడు (పెదబాబు), ధర్మాన రామ్ మనోహర్ నాయుడు (చిన్ని), డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామ్ భరత్, మనుమరాలు ధర్మాన వైది తదితరులు. ఆధ్యాత్మిక వేత్త గుమ్మా నగేష్ శర్మ నేతృత్వంలో గ్రామ పురోహితులు శృంగారం ధనుంజయ శర్మ , వివిఎస్ ప్రకాష్ ఆధ్వర్యంలో వేద పఠనం జరిగింది .ఈ కార్యక్రమంలో ధర్మాన సోదరులు సత్యనారాయణ ,కృష్ణదాస్,ప్రసాదరావు,రామదాస్ కుటుంబాలు రామలింగం నాయుడి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.మధ్యాహ్నం గ్రామంలో వివిధ కళారూపాలతో శోభా యాత్ర జరిగింది. మధ్యాహ్నం నాదస్వర విన్యాసాలు, చెంచు బాగోతం, శ్రీ వాలీ-సుగ్రీవుల యుద్ధం, డప్పు వాయిద్యాలు, తప్పెటగుళ్లు, కోయి నృత్యాలు వగైరాలతో తొలి రోజు ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది.

మబుగాం పురవీధుల నుంచి శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య సారథ్యంలో చిక్కోలు జానపద కళారీతల ప్రదర్శన కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ ఛైర్మన్ డాక్టర్ దీర్ఘాశి విజయ భాస్కర్,మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి,డిసిసిబి మాజీ ఛైర్మన్ డోల జగన్,డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ గొండు కృష్ణ మూర్తి,శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు శిమ్మ రాజశేఖర్,జిల్లా కార్యదర్శి కెఎల్ ప్రసాద్,ఆహ్వాన కమిటీ కార్యదర్శి మునుకోటి సత్యనారాయణ ,కోశాధికారి చల్లా శ్రీనివాసరావు,సాంఘిక సంక్షేమ అధికారుల సంఘం పూర్వ నాయకులు కొర్ను సింహాచలం, పోలాకి మాజీ ఎంపిపి కరిమి రాజేశ్వరరావు ,మబగాం గ్రామ ప్రముఖులు ధర్మాన లక్ష్మణ దాస్ , వైకాపా దళిత నేత పొన్నాడ రుషి,ప్రముఖ వాణిజ్య వేత్త కట్టబాబు,విశ్రాంత తహశీల్దార్ ఐటి కుమార్,రంగస్థల కళాకారుల సమాఖ్య నాయకులు లోకనాథం రామలింగ స్వామి,చిట్టి వెంకట రావు ,మీడియా సెల్ ప్రతినిధులు ఎన్.ఈశ్వరరావు,సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మ సంస్కారమే వారసత్వం

**డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్**



పోలాకి : తల్లిదండ్రులు ఇచ్చిన జన్మ సంస్కారమే వారసత్వం కావాలని ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ చెప్పారు. మంగళవారం సాయంత్రం తన తండ్రి స్వర్గీయ ధర్మాన రామలింగ నాయుడు శతజయంతి ఉత్సవాల ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. మితభాషిగా ఉత్తమ విలువలు నేర్పిన తండ్రిగా, సాహిత్య సంగీత రంగాలలో నిష్ణాతులై ఆదర్శప్రాయమైన జీవితం గడిపారని అన్నారు. సంపద కన్నా చదువుకు విలువనిచ్చిన వ్యక్తి గా కుటుంబ సంబంధాలను గౌరవించిన మనిషిగా తమకు ఒక ఉన్నతమైన వారసత్వాన్ని అందించారని చెప్పారు. తమ తల్లిదండ్రుల నుంచి నేర్చుకున్న విలువలను తమ వారసులకు కూడా రావాలని ఆకాంక్షించారు. తమ స్వగ్రామమైన మాబుగాం తమ కుటుంబం కన్నా తమ రాజకీయ ఉన్నతి కోసం ఎన్నో త్యాగాలు చేసిందని చెప్పారు. సాంస్కృతిక శాఖ పూర్వ సంచాలకులు డాక్టర్ డి విజయ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ రెవిన్యూ శాఖ మాత్యులు, శ్రీకాకుళం శాసన సభ్యులు ధర్మాన ప్రసాద రావు మాట్లాడుతూ తమ తల్లదండ్రుల స్వగ్రామం నేర్పిన విలువలే తమ ఉన్నతికి కారణమని అన్నారు. తమ సోదరుల జీవితంలో రాజకీయంగా అత్యున్నత శిఖరాలను అధిరోహించామని మబాగాం గ్రామస్తులు, నరసన్నపేట నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబాన్ని రాజకీయ వైభవం దిశగా తీసుకు వెళ్లారని చెప్పారు. తన తండ్రి శత జయంతి ఉత్సవాలను భవిష్యత్తు తరాలకు, కుటుంబ విలువలకు స్ఫూర్తిగా నిలవాలనే ఆలోచనతో ఏడాది పొడుగునా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు, కవి జర్నలిస్టు నల్లి ధర్మారావు, స్నేహాంజలి వ్యవస్థాపకుడు గురుగుబెల్లి లోకనాథం, విశ్రాంత అధికారులు కేవిఎన్ మూర్తి, ముక్కోటి సత్యనారాయణ, బుర్ర ఆదినారాయణ శాస్త్రి, ధర్మాన సత్యనారాయణ, డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, ధర్మాన రాందాస్ తదితరులు మాట్లాడారు.

## లోక్ సభ లో గళమెత్తిన
# విశాఖ ఎంపీ ఎంవీవీ

- ఆంధ్రాలో పెండింగ్ లో ఉన్న 13 మెడికల్ కాలేజీ ల నిర్మాణాలకు ఆర్థిక సహాయాన్ని అందించండి
- ప్రథమ శ్రేణి నగరాలలో పబ్లిక్ ఆసుపత్రుల స్థాపనకు చొరవ చూపండి
- ప్రశ్నోత్తరాల సమయంలో వైద్య రంగ లో ప్రత్యేక అవశ్యకతల గురించి లోక్ సభలో ప్రస్తావన



విశాఖపట్నం / న్యూ ఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్ లో పెండింగ్ లో ఉన్న 13 మెడికల్ కాలేజ్ ల నిర్మాణాలకు సంబంధించి ఆర్థిక సహాయాన్ని అందించాలని విశాఖ ఎంపీ ఎంవీ వీ సత్యనారాయణ అన్నారు. లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఆంధ్రప్రదేశ్ లో వైద్య అవసరాలకు సంబంధించి మెడికల్ కాలేజీ ల అవశ్యకతను ప్రస్తుతించారు. విభజన తదుపరి రూపుదిద్దుకున్న ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం ప్రథమ శ్రేణి మినహా, ద్వితీయ, తృతీయ శ్రేణీ నగరాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ సెక్టార్ లో మాత్రమే అంతంత మాత్రంగా సూపర్ స్పెషాలిటీ హెల్త్ కేర్ సర్వీసులు ప్రజలకు అందుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో పబ్లిక్ సెక్టార్ లో పలు నిర్మాణాల అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయం పై ఇప్పటికే దృష్టి సారించి, ప్రజారోగ్యాన్ని పరిగణలో కి తీసుకుని నాణ్యమైన వైద్యాన్ని , తక్కువ ఖర్చుతో అందిస్తోందన్నారు. ఈ క్రమంలో పేద ప్రజల వైద్యాన్ని దృష్టి లో ఉంచుకుని ఆంధ్రప్రభుత్వం వై ఎస్ ఆర్ ఆరోగ్య శ్రీ ప్రోగ్రాం ద్వారా విస్కృత సేవలు అందిస్తోందన్నారు. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం 16 నూతన మెడికల్ కాలేజీ లను స్థాపించేందుకు ప్రణాళికలు సిద్ధంచేయగా , అందులో కేంద్రప్రభుత్వం మూడు నూతన కాలేజీ ల స్థాపనకు పచ్చజెండా ఊపడం సంతోషకరమన్నారు.

తక్కిన 13 కాలేజీ ల స్థాపనకు మరింత చొరవచూపి ఆర్థిక సహాయాన్ని అందించాలని ఎంపీ ఈ సందర్భం గా కోరారు.

# డిప్యూటీ మేయర్లపై సీఎం జగన్ కీలక నిర్ణయం



తాడేపల్లి: డిప్యూటీ మేయర్లపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఇద్దరు డిప్యూటీ మేయర్లు, ఇద్దరు వైస్ ఛైర్మన్ల నియామకాన్ని చేపట్టనున్నారు. ఇందుకోసం మున్సిపల్ చట్టాన్ని సవరించనుంది. ఆర్డినెన్స్ తెచ్చిన తర్వాత ఈ నెల 18న యథాతథంగా మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరగనున్నాయి. ఇక పురపాలక ఎన్నికల్లో ఇదివరకెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో వైఎస్సార్‌సీపీ మొత్తం కార్పొరేషన్లను క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. 75 పురపాలక సంఘాలు, 11 కార్పొరేషన్లను గెలుచుకొని అఖండ విజయం సాధించింది.ఏపీ చరిత్రలో ఇంతవరకు ఒకే పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఇదే తొలిసారి.

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలు జై కొట్టడంతో.. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ.. ఇలా మూడు ప్రాంతాల్లోనూ వైఎస్సార్ సీపీ ఆధిక్యం కొనసాగడం విశేషం. దీంతో మూడు రాజధానులకు ప్రజలు మద్దతిచ్చినట్లు స్పష్టమవుతోంది. ఇక నగర పాలక సంస్థల్లో తుడిచి పెట్టుకుపోయిన టీడీపీ.. మున్సిపాలిటీలల్లోనూ బోర్లా పడింది. కనీసం ఒక్కటి కూడా గెలుచుకోలేకపోయింది. ఇక జనసేన, బీజేపీ, వామపక్ష పార్టీలు అసలు పత్తా లేకుండా పోయాయి.





విశాఖపట్నం రూరల్ వి.మాడుగుల నియోజకవర్గం మాడుగులలో నారాయణరావు కాలనిలో కొలువై ఉన్న శ్రీ మోదమాంబ అమ్మవారి పండగ సందర్భంగా ప్రభుత్వ విప్ , మాడుగుల శాసన సభ్యులు బూడి ముత్యాలనాయుడు తోపాటు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు మొదమాంబ అమ్మవారి ఉత్సవాల కు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘటాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ఘటాలను ఎత్తుకొని కొంతవరకు మహిళలతో పాల్గొన్నారు. అనంతరం మొదమాంబ అమ్మవారి తీర్థ ప్రసాదం స్వీకరించి వేద పండితుల ఆచీర్వాదం పొందారు.

# తిరుపతి, సాగర్ ఉపఎన్నికలకు షెడ్యూల్




దిల్లీ: దేశవ్యాప్తంగా ఉప ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) విడుదల చేసింది. 2 లోక్‌సభ, 14 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఏపీలోని తిరుపతి లోక్‌సభకు, తెలంగాణలోని నాగార్జున సాగర్ శాసనసభ స్థానానికి ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించి ఈనెల 23 నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది. ఏప్రిల్ 17న తిరుపతి, నాగార్జున సాగర్ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. ఈనెల 30 వరకు నామినేషన్ల దాఖలుకు ఈసీ గడువు విధించింది.

ఈనెల 31న నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 3న నామినేషన్ల ఉపసంహరణకు ఎన్నికల సంఘం గడువుగా నిర్ణయించింది. మే 2న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. వైకాపా ఎంపీ బల్లి దుర్గాప్రసాద్ మృతితో తిరుపతిలో.. తెరాస ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య మరణంతో నాగార్జున సాగర్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ఆయా ప్రాంతాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

# గోదావరిలో స్వాత్మానందేంద్ర పుణ్యస్నానం



రాజమహేంద్రవరం : విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతులు చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్ర గోదావరి జిల్లాల్లో కొనసాగుతోంది. మంగళవారం వేకువజామున కొవ్వూరు వద్ద గోదావరి తీరంలో స్వామీజీ పుణ్యస్నానం చేసారు. సూక్త పారాయణ చేసి జపమాచరించారు. అలాగే పవిత్ర గోదావరి జలాలలో దండ తర్పణ నిర్వహించారు. గోదావరి మాతకు హారతులిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. విశాఖ శ్రీ శారదాపీఠం తరపున గోదావరి నదీమతల్లికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం గోష్పాద క్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ పండితులు గోష్పాద క్షేత్రం విశిష్టతను స్వామీజీకి వివరించారు. ఈ క్షేత్రంలో వెలసిన శివలింగానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం గోదావరి తీరంలోని సంస్కృత భారతి ప్రతినిధులతో జరిగిన చర్చాగోష్టిలో స్వామీజీ పాల్గొన్నారు.

ఆహ్లాదకరమైన వాతావరణంలో సంస్కృత భాషలో ఈ చర్చ సాగింది. హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసేందు కు విశాఖ శ్రీ శారదాపీఠం కృషి చేస్తోం దని పండితులకు స్వామీజీ వివరిం చారు.

పాఠశాల స్థాయిలో సంస్కృత భాషను తప్పనిసరి చేసేలా కృషి చేయాలని స్వామీజీకి విన్నవించారు సంస్కృతభారతి ప్రతినిధులు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



విశాఖపట్నం : జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరములో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన వారిలో జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, జిల్లా జాయింట్ కలెక్టర్లు ఎం. వేణుగోపాల్ రెడ్డి, పి. అరుణ్ బాబు, ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. ప్రసాద్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు రమణమూర్తి, డిసిఓ ఎండి మిల్టన్, కలెక్టర్ కార్యాలయ ఎఓ రామమోహనరావు, వివిధ విభాగాల పర్యవేక్షులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి ఎమ్మెల్యే ధర్మశ్రీ అభినందనలు



చోడవరం: - రాజ్యసభ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డికి చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించేందుకు కృషి చేసినందుకు గాను ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

# చావు కబురు చల్లగా యూనిట్ సందడి...



మద్దిలపాలెం : చావు కబురు చల్లగా చిత్రం ను విజయవంతం చేయాలని చిత్ర దర్శకుడు కౌశిక్ కోరారు. జగదాంబ జంక్షన్ లో ఉన్న కెఎల్ఎం ఫ్యాషన్ మాల్ లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 19న చిత్రం విడుదల అవుతుంది అన్నారు. ఈ చిత్రం లో హీరో ఒక చావు ఇంటికి వెళ్ళి అక్కడ హీరోయిన్ తో ఏ విధంగా ప్రేమలో పడ్డారు, ఏం జరిగింది, చావు ఇంటిలో చల్లని కబురు ఏంటి అనేది చిత్ర కథాంశం అన్నారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ విశాఖ అంటే తనకు ఎంతో ఇష్టమని చెప్పారు. విశాఖ లో షూటింగ్ జరుపుకుంటున్న సమయం లో ఇక్కడ వారి ఏవిధంగా మాట్లాడుతారో తాను ఈ చిత్రంలో మాట్లాడామన్నారు. అది తెరపై చూడవచ్చు అన్నారు. హీరోయిన్ లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ ఈ చిత్రం చేయడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. ఎంతో మంచి ఎంటర్టైన్మెంట్ మూవీ, ప్రతి ప్రేక్షకుడు బాగా ఎంజాయ్ చేస్తారు అన్నారు. చిత్ర దర్శకుడు కౌశిక్ ఎంతో బాగా తీశారని అన్నారు. తనకు, హీరో కార్తికేయ కు మంచి పేరు తెస్తుంది అన్నారు. సాయంత్రం చిత్ర యూనిట్ సిఎంఆర్ షాపింగ్ మాల్ లో సందడి చేశారు.

# రైల్వేను ఎన్నటికీ ప్రైవేటీకరించం

## లోక్‌సభలో పీయూష్ గోయల్ స్పష్టం



దిల్లీ: రైల్వేలను ఎన్నటికీ ప్రైవేటీకరించబోమని, అయితే మరింత మెరుగైన సేవలు అందించడం కోసం ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహిస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి పీయూష్ గోయల్ మంగళవారం స్పష్టం చేశారు. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా నేడు లోక్‌సభలో రైల్వేలకు నిధుల కేటాయింపులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా గోయల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు కలిసి పనిచేస్తే పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను సృష్టించొచ్చని అన్నారు. అప్పుడే దేశం కూడా అభివృద్ధి పథంలో పయనించగలదని చెప్పారు.

"రైల్వేలను ఎన్నటికీ ప్రైవేటీకరించబోం. ఇది ప్రతి భారతీయుడి ఆస్తి. ఎప్పటికీ కేంద్ర ప్రభుత్వంతోనే ఉంటుంది. అయితే రైల్వేలో సేవలను మరింత మెరుగుపర్చడం కోసం ప్రైవేటు పెట్టుబడులను మేం స్వాగతిస్తాం" అని గోయల్ వెల్లడించారు. ఇక 2021-22 ఆర్థిక సంవత్సరానికి గానూ రైల్వే కేటాయింపులను ప్రభుత్వం భారీగా పెంచిందని ఆయన తెలిపారు. 2019-20 ఆర్థిక సంవత్సరంలో ఇవి రూ.1.5లక్షల కోట్లు ఉండగా.. ప్రస్తుత బడ్జెట్‌లో రూ.2.15లక్షల కోట్లు కేటాయించిందని చెప్పారు.

రైలు ప్రయాణికుల భద్రతపై తాము గట్టిగా దృష్టిపెట్టామని గోయల్ ఈ సందర్భంగా అన్నారు. గత రెండేళ్లుగా ఒక్క రైలు ప్రయాణికుడు కూడా ప్రాణాలు కోల్పోలేదని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. 2019 మార్చి తర్వాత నుంచి రైలు ప్రమాదాల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com